శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం.....!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 258, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (9491020055) సోమవారం - 02 - డిసెంబర్ - 2024

పెంగల్ ఎఫెక్ట్ :

ఏపీలో అతి భారీ వర్షాలు-ఆందోళనలో రైతన్నలు

విజయవాడ : ఏపీకి రానున్నరెండు, మూడు రోజుల్లో భారీ వర్ష సూచన. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఆదివారం మధ్యాహ్నం తమిళనాడులోని కారైకాల్ దగ్గర తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

సింగపూర్ లో భార్య మాట

భారతీయుడికి జాక్ పాట్ : మిలియనీర్ అయ్యాడు...

న్యూఢిల్లీ : సింగపూర్ లో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి లక్కీ డ్రాలో 1 మిలియన్ డాలర్లు (రూ.8 కోట్లకు పైగా) గ్రాండ్ ప్రైజ్ గెలుచుకుని ఓవర్ నైట్ మిలియనీర్ గా మారాడు. ఈ విజయానికి కారణం అతడి భార్యనే. ఎందుకంటే, ఆమె కోరిక మేరకు అతడు తన భార్య కోసం 3 నెలల క్రితం బంగారం

మిగతా..2లో

రిలీజ్ కోసమా..?

నారా లోకేష్ తో హీరో మంచు విష్ణు భేటీ..

కేవలం సినిమా పరిశ్రమ అంశాలపైనా?

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో సినీ నటుడు మంచు విష్ణు ఇటీవల సమా వేశమ య్యారు. ఈ విషయాన్ని మంచు విష్ణు

మిగతా..2లో

సీఎం ఎవరు : డిసెంబరు 5న కొలువుతీరనున్న 'మహాయుతి' సర్కారు..

సీఎంగా ఆయనకే ఛాన్స్!

మహారాష్ట్ర : మహారాష్ట్ర సీఎం పదవిపై ఇంకా ఉత్కంఠ వీడలేదు. ఈ కీలకమైన పదవి బీజేపీకి దక్కడం ఖాయమైంది. అయితే దేవేంద్ర ఫడ్నవిస్‌తో పాటు బీజేపీ నేతలు మురళీధర్, వినోద్ తావ్డే, రాధాకృష్ణ విఖే పాటిల్ వంటి నేతలు సీఎం రేసులో ఉన్నారని తెలుస్తోంది. అయినప్పటికీ తదుపరి సీఎం అయ్యే ఛాన్స్ మాత్రం ఫడ్నవిస్‌కే ఎక్కువగా ఉందని సమాచారం. ఎందుకంటే.. ఫడ్నవిస్ గతంలో రెండు సార్లు సీఎంగా వ్యవహరించారు. ఈయన ఒకసారి డిప్యూటీ సీఎంగా సైతం బాధ్యతలు నిర్వర్తించారు. డిసెంబరు 2న మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యేలంతా సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని దక్కించుకునే వ్యక్తికే సీఎం అయ్యే ఛాన్స్ వరిస్తుంది.

గవర్నర్‌తో భేటీ.. అసలేం జరుగుతోంది?

2లో



- అక్కడే మాజీ రాష్ట్రపతి, ఎందుకు?
- ఐదు రాష్ట్రాలకు రూ2 వేల కోట్లా..
- అమెరికా చిన్నపాటిపై చర్చ
- అప్పటి అధికారులను రేపో మాపో విచారణ
- గవర్నర్‌తో చంద్రబాబు గంటపైగా భేటీ

సోలార్ విద్యుత్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన అప్పటి అధికారులను రేపో మాపో విచారించే అవకాశమున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది. అధికారుల తర్వాత అప్పటి ప్రభుత్వ పెద్దను విచారించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇందులో నిజమెంత అనేది తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే.శుక్రవారం రాత్రి గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు సమావేశం వెనుక కారణమేంటి? ఆ భేటీలో మాజీ రాష్ట్రపతి కూడా ఉన్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అసలేం జరుగుతోంది?

అమరావతి: ఏపీ రాజకీయాల్లో త్వరలో సంచలనం జరగబోతోందా? అందుకు సంబంధించిన పనులు చకచకా జరుగుతున్నాయా? డీటేల్స్‌లోకి వెళ్తే..రాజకీయాలు ఎప్పుడు ఏ విధంగా మలుపు తిరుగుతాయో తెలీదు.

అసలు రీజన్ అదేనా? ఏపీకి కంపెనీలు అందుకే రావడం లేదా?

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నేత. ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో అభివృద్ధి వేగంతో పరుగులు తీస్తుందంటారు. అలాగే పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉంటుంది. అన్ని రకాలుగా రాయితీలు ఏపీలో నెలకొల్పితే లభిస్తాయి. చంద్రబాబు వల్ల రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం, విశ్వాసం ఇటు పారిశ్రామికవేత్తల్లోనూ, అటు ఇన్వెస్టర్లలోనూ ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హైదరాబాద్ నగరానికి అనేక సంస్థలను తీసుకు వచ్చిన ఘనత చంద్రబాబుదే. అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన తర్వాత మాత్రం అంతగా పారిశ్రామికంగా సాధించ లేకపోతున్నారు. 2014లో చంద్రబాబు మొదటిసారి ఏపీలో అధికారంలోకి వచ్చినప్పుడు కూడా అనేక పరిశ్రమలు వస్తాయని భావించారు. కియా పరిశ్రమను అయితే అనంతపురానికి తేగలిగారు. బెంగళూరుకు దగ్గరగా ఉన్నందున అనంతపురంలో కియా పరిశ్రమ క్లిక్ అయింది. కియా కార్లకు కూడా మంచి డిమాండ్ ఏర్పడింది.

ఒంగోలు :స్పా సెంటర్‌లో

క్రాస్ మసాజింగ్..

పెద్దసంఖ్యలో కండోమ్స్, గంజాయి

ప్రకాశం బ్యూరో : అది పేరుకు మసాజ్ పార్లర్. కానీ అందులో మహిళలతో పురుషులకు మసాజ్ చేయిస్తూ నిర్వాహకులు అడ్డంగా దొరికిపోయారు. ఆ మసాజ్‌లో గంజాయి ప్యాకెట్లు, కండోమ్‌ల ప్యాకెట్లు కూడా పెద్దసంఖ్యలో దొరికాయి. ఒంగోలు నడిబొడ్డున బండ్లమిట్ట సెంటర్‌లోని పార్వతమ్మ గుడి వద్దనున్న వీ2 మసాజ్ పార్లర్‌లో జరుగుతున్న ఈ తతంగాన్ని పోలీసులు బయటపెట్టారు. ఈ స్పాలోని సీలింగ్ లైట్లు అమర్చే రంధ్రాలలో 10 గంజాయి ప్యాకెట్లు దొరికాయి. 25 కండోమ్ ప్యాకెట్లు, 10 కండోమ్ బాక్సులను గుర్తించారు. పోలీసులు వస్తున్నారన్న సమాచారం ముందస్తుగా అందడంతో అక్కడున్న

మిగతా..2లో

వైసీపీ హార్డ్‌కోర్ కేడర్ డీలా..

కలిసిరాని నేతలు...

- సంక్రాంతి తర్వాత రెండు రోజుల పాటు జిల్లా పర్యటనలు
- జగన్ జనంలోకి వెళ్లేందుకు రెడీ

"మీకోసం నా ఇల్లు, ఆఫీసు తెరిచే ఉంటాయి"..

2లో

వయనాడ్ ప్రజలతో ప్రియాంకాగాంధీ

కేరళ(న్యూఢిల్లీ), : లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ప్రియాంకాగాంధీ వయనాడ్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. శనివారం రోజు వయనాడ్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ.. తనను ఎంపీగా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజల కోసం తన ఇల్లు, ఆఫీసు తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉంటాయని ప్రియాంక వెల్లడించారు.

ఆ..రూల్ అమలు తిరుమలలో ఇక పప్పులు ఉడకవ్..

తిరుమల :శనివారం నుంచి తిరుమలలో రాజకీయ ప్రసంగాలపై నిషేధం మొదలైంది. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది.ఇటీవల టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శనివారం నుంచి అమలు చేస్తోంది. తిరుమలలో అడుగుపెట్టామంటే చాలు.. అడుగడుగునా గోవిందా..గోవిందా అనే నామ స్మరణతో సప్తగిరులు మార్మోగుతాయి.అలాంటి తిరుమలపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది బోర్డు. గతానికి భిన్నంగా ఈసారి వ్యవహరించనుంది.అందుకు సంబంధించి నిర్ణ యాలు తీసుకోవడం, బోర్డు ఆమోదించడం చకచకా జరిగి పోయింది.దేవుడి పేరు చెప్పి

మిగతా..2లో

10 ఏళ్లలో లక్షల కోట్లు అప్పులు

- కేసీఆర్ పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పులు చేశారు
- తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెల రూ.6500 కోట్లు వడ్డీ కడుతుందిత
- రాష్ట్రంలోని రైతులకు శుభవార్త.. రూ.2 లక్షల రుణమాఫీ చేసిన సర్కార్.. సీఎం కీలక ప్రకటన!
- రైతులకు భారీ శుభవార్త చెప్పిన సీఎం.. రైతు భరోసాపై క్లారిటీ!

హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మరోసారి సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెల రూ.6500 కోట్లు వడ్డీ కడుతుందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న 10 ఏళ్లలో లక్షల కోట్లు అప్పులు చేసిందని సీఎం తెలిపారు. కేసీఆర్ పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. తమ ఏడాది పాలనపై సంతృప్తిగా ఉన్నామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే శ్వేతపత్రం విడుదల చేశాం. అప్పులతో కేసీఆర్ రాష్ట్రాన్ని మాకు అప్పగించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ రైతులకు అన్ని విధాలా ఆదుకున్నాం అని అన్నారు. కేసీఆర్ పెండింగ్ పెట్టిన రూ.7,625 కోట్ల రైతు బంధు మేం అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించామన్నారు. ఇప్పటి వరకు 25.35 లక్షల మంది రైతులకు రూ.21వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు గుర్తు చేశారు. మిగతా 9 ఏళ్లు కూడా అన్ని కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తామనే నమ్మకం తమకు ఉందన్నారు. నెహ్రూ నుంచి నేటి వరకు రైతులకు తొలిప్రాధాన్యం ఇస్తున్నది కాంగ్రెస్‌పార్టీయేనన్నారు. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పదేళ్లపాటు మోసం చేసిందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. సంక్రాతి తర్వాత రైతుల అకౌంట్లో జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. త్వరలోనే క్యాబినెట్‌లో చర్చించి..

6 అబద్ధాలు 66 మోసాలు....

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల
- ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు ప్రచారం చేసిన కాంగ్రెస్
- ఈ ఏడాదిలో ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదన్న కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వెల్లడి

ఆ..రూల్ అమలు : తిరుమలలో ఇక పప్పులు ఉడకవ్..

మొదటి పేజి తరువాయి

తిరుమలలో రాజకీయాలు మాట్లాడడం ఇటీవల కాలంలో ఎక్కువైంది. అక్కడ రాజకీయాల గురించి మాట్లాడితే.. మేసెజ్ ప్రజల్లోకి వెళ్తుందనేది నేతల ఆలోచన. గడిచిన ఐదేళ్లు అక్కడి నుంచి రాజకీయ ప్రసంగాలు, విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. సింపుల్‌గా చెప్పాలంటే తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఆటంకం కలిగింది.పరిస్థితి గమనించిన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పాత పద్ధతికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. రాజకీయ విమర్శలు చేసే వ్యక్తులు ఈ విషయాన్ని దృష్టి పెట్టుకోవాలని విజ్ఞప్తి చేసింది బోర్డు. నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.బోర్డులో నిర్ణయం తీసుకోగానే నేతలు పెద్దగా మాట్లాడిన సందర్భాలు లేవు. చాలామంది నేతలు తిరుమల వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మాట్లాడాలని కొంతమంది ఒత్తిడి చేసినా, తప్పించుకునే ప్రయత్నం చేశారు కొందరు.అలాగే స్థానికులకు డిసెంబర్ 3న శ్రీవారి దర్శనం కల్పించనుంది టీటీడీ. ప్రతినెలా మొదటి మంగళవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో ఉదయం ఐదుగంటలకు టోకెన్లు జారీ చేయనుంది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలతో పాటు తిరుమలకు చెందిన స్థానికులు ఆధార్ ఒరిజినల్ కార్డును చూపించి టోకెన్లు పొందవచ్చు.రీసెంట్‌గా తిరుమల కొండపై ఆలయం ముందు ఓ నాయకుడికి చెందిన బంధువులు ఫొటో షూట్ చేశారు. నలుగురు ఫొటోగ్రాఫర్లతో వీడియోలు, ఫొటోలు తీయించు కుంటూ హడావుడి చేశారు. ఇంత జరుగుతున్నా విజిలెన్స్ అధికారులు ఏమీ తెలియనట్టు వ్యవహరించడం గమనార్హం.నెల రోజుల కిందటికి వెళ్తే.. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ దంపతులు ఆలయం సమీపంలో రీల్స్ చేశారు. దీనిపై టీటీడీ విభాగం ఫిర్యాదు చేయడం, కేసు నమోదు కావడం జరిగిపోయింది. ఇదేకాకుండా నిత్య అన్నదానం మెనూలో మార్పులు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఒకొక్కటిగా తిరుమలలో మార్పులు చేసుకుంటూ వస్తోంది టీటీడీ.

పెంగల్ ఎఫెక్ట్ : ఏపీలో అతి భారీ వర్షాలు-ఆందోళనలో రైతన్నలు

మొదటి పేజి తరువాయి

ఈ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించిన అధికారులు.. రాష్ట్రంలోని రెండు పోర్టుల్లో ప్రమాద హెచ్చరికల్ని జారీ చేశారు.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం క్రమంగా బలపడి తుపానుగా మారుతుందని వెల్లడించిన వాతావరణ శాఖ అధికారులు.. ఈ తుపానుకు పెంగల్ గా నామకరణం చేశారు. ఈ వాయుగుండం గడిచిన 6 గంటల నుంచి గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని వాతావరణశాఖ అధికారి వెల్లడించారు. ఇది శ్రీలంకలోని ట్రింకోమలీకి ఉత్తర ఈశాన్య దిశగా 270, నాగపట్టణానికి తూర్పుగా 300 కేంద్రీకృతమైందని వెల్లడించారు.ఈ వాయుగుండం వాయువ్య దిశగా కదిలి.. రానున్న 6 గంటల్లో తుపానుగా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఇది నవంబర్ 30న ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి దగ్గర, కారైకాల్ – మహాబలిపురం తీరాల మధ్య.. తీరం దాటే అవకాశముందని వెల్లడించారు. తీరం దాటే సమయంలో గంటకు 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీస్తాయని తెలిపారు.తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. ఇక పోర్టుల్లోను తుఫాను ప్రభావంతో అలల ఉద్ధృతి తీవ్రంగా ఉంటుందన్న వాతావరణ శాఖ అధికారులు.. కృష్ణపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సుదీర్ఘ సముద్ర తీరం ఉన్న రాష్ట్రంలోని మిగిలిన పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తుపాను సమయంలో అలల తాకిడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి.. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెటళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు.బంగాళాఖాతంలో పెను తుపాను తీవ్రరూపం దాల్చడంతో పుదుచ్చేరి, కారైకల్‌లోని పాఠశాలలు, కళాశాలలకు స్థానిక యంత్రాంగం శుక్ర, శనివారాలు సెలవులు ప్రకటించారు. తుపాను కారణంగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు, బలమైన గాలులు, వరదలు వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లోతట్టు ప్రాంతాలు, తీర ప్రాంతాల్లోని నివాసితులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు, ఈ వారం చివరిలో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని.. కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.పెంగల్ తుఫాను కారణంగా తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా తమిళనాడులోని చాలా ప్రాంతాల్లో విస్తృతంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అధికారులు.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది.అలాగే.. ఆంధ్రప్రదేశ్ లోని దక్షిణ జిల్లాలలో పాటు యానాం, రాయలసీమలలో భారీవర్షాలు కురుస్తాయని, లోతట్టు ప్రాంతాలలో స్థానికంగా వరదలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

సింగపూర్ లో భార్య మాట భారతీయుడికి జాక్ పాట్ : మిలియనీర్ అయ్యాడు...

మొదటి పేజి తరువాయి

కొనుగోలు చేసిన సందర్భంగా ఈ లక్కీ డ్రాలో భాగస్వామ్యం పొందాడు. దాంతో, అతని ఈ విజయం అతని భార్యను మరింత థ్రిల్ కు గురి చేసింది.లక్కీ డ్రాలో తనకు మిలియన్ డాలర్ల జాక్ పాట్ లభించడంపై ఆ వ్యక్తి ఆనందోత్సాహాలతో ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు. ముఖ్యంగా, ఈ వార్త తనకు తన తండ్రి వర్ధంతి రోజు తెలిసిందని, ఇది తనకు తన తండ్రి ఇచ్చిన బహుమతిగా భావిస్తానని ఆ వ్యక్తి ఆనందభాష్పాలతో చెప్పాడు. గత ఆదివారం (నవంబర్ 24) సింగపూర్ లో ముస్తఫా జ్యువెలరీ నిర్వహించిన లక్కీ డ్రాలో బాలసుబ్రమణియన్ చిత్తంబరం టాప్ ప్రైజ్ గెలుచుకున్నాడు. అతడు సింగపూర్ లోని ఒక ప్రైవేటు సంస్థలో గత 21 ఏళ్లుగా ప్రాజెక్ట్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు.ముస్తఫా జ్యువెలరీ వార్షిక కార్యక్రమంలో భాగంగా, సివిల్ సర్వీస్ క్లబ్ ఏ టెస్సెన్సోన్ లో ఈ డ్రా ను నిర్వహించారు. నగల దుకాణంలో కనీసం 250 అమెరికన్ డాలర్లు ఖర్చు చేసిన కస్టమర్లు డ్రాకు అర్హులు. లిటిల్ ఇండియాలోని ఈ దుకాణాన్ని సందర్శించిన సమయంలో చితంబరం తన భార్యకు 6,000 అమెరికన్ డాలర్లు ఖర్చు చేసి బంగారు ఆభరణాలు కొనుగోలు చేశాడు.ఈ వార్త విన్న అనంతరం వీడియో కాల్ ద్వారా కన్నీటి పర్యంతమైన చిత్తంబరం అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 'ఈ రోజు మా నాన్న నాలుగో వర్ధంతి' అని గుర్తు చేసుకున్నారు. ఈ శుభవార్తను తన తల్లితో పంచుకున్నానని, సింగపూర్ లో పనిచేసిన సంవత్సరాలకు కృతజ్ఞతగా తన విజయాల్లో కొంత భాగాన్ని సమాజానికి విరాళంగా ఇవ్వాలని యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ విషయం తెలిసిన వారు భార్య మాట వింటే ఇలా అదృష్టం కలిసి వస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. చిత్తంబరం ఒక్కడే కాదు.. గతంలో చాలామంది తమ జీవిత భాగస్వామి సలహాను పాటించి, అదృష్టవంతులు అయ్యారు. ఏప్రిల్ 2023 లో, మలేషియాలోని క్లాంగ్ కు చెందిన ఒక వ్యక్తి తన భార్య మాటలు విన్న తరువాత 3 మిలియన్ డాలర్లు (900,000 అమెరికన్ డాలర్లు) గెలుచుకున్నాడు. చెంగ్ అనే వ్యక్తి సాధారణ లాటరీ ప్లేయర్, కానీ అతని సాధారణ నంబర్లు జనవరిలో అమ్ముడుపోయాయి. భార్య సూచన మేరకు బిగ్ స్వీప్ టికెట్ కొనుక్కున్నాడు. ఆ టికెట్ కు 3 మిలియన్ డాలర్ల జాక్ పాట్ తగిలింది.

రిలీజ్ కోసమా..? నారా లోకేష్ తో హీరో మంచు విష్ణు భేటి..

మొదటి పేజి తరువాయి

తన ట్విట్టర్ ఖాతాలో వెల్లడించారు. "సోదరుడు, డైనమిక్ మినిస్టర్ నారా లోకేశ్‌తో పలు అంశాలపై చర్చలు ఫలవంతంగా జరిగాయని" ఆయన పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ సానుకూల ధృక్పదం కలిగిన వ్యక్తిగా ప్రశంసిస్తూ, భగవంతుడు ఆయనకు మరింత శక్తిని ప్రసాదించాలని ట్వీట్‌లో పేర్కొన్న విష్ణు, "హర హర మహాదేవ" అంటూ ట్వీట్ ముగించారు.విష్ణు, లోకేశ్‌తో అనేక అంశాలపై చర్చించారని చెప్పినప్పటికీ, వాటి గురించి వివరణ తెలియలేదు. మంచు విష్ణు, సినిమా ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నందున, వారి చర్చల ప్రధాన విషయాలు సినిమా పరిశ్రమ విస్తరణపై ఉండవచ్చని భావించబడుతోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఇప్పటికే సినీ పరిశ్రమను ప్రోత్సహించడానికి కీలక నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, మంచు విష్ణు మంత్రి లోకేశ్‌తో సమావేశం కావడం ఆసక్తి కలిగించింది. కేవలం సినిమా పరిశ్రమ అంశాలపైనా? లేక రాజకీయ అంశాలపైనా చర్చలు జరిగాయా అన్నది తెలియాల్సి ఉంది.మంచు కుటుంబం గతంలో వైసీపీకి దగ్గరగా ఉండింది. మోహన్‌బాబు పార్టీలో చేరకపోయినా, వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలకు మద్దతు తెలపడం, ముఖ్యంగా జగన్‌కు సానుకూలంగా స్పందించడం తెలిసిందే. మోహన్‌బాబు, మంచు విష్ణు జగన్‌తో స్నేహ సంబంధాలు కొనసాగించారని కూడా వార్తలు వచ్చాయి. అయితే, ప్రభుత్వం మారిన తరువాత మంచు ఫ్యామిలీ స్వరం మారింది.ఇందులో భాగంగా, ప్రస్తుతం మంత్రి నారా లోకేశ్‌ను మంచు విష్ణు కలవడం చర్చనీయాంశంగా మారింది. 2022లో మంచు విష్ణు అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో సమావేశమై, సినిమా టికెట్ల ధరపై నెలకొన్న గందరగోళం గురించి చర్చించారు. ఆ సమయంలో, జగన్ ప్రభుత్వం సినీ పరిశ్రమ పట్ల సానుకూలంగా వ్యవహరించలేదనే విమర్శలు కూడా వచ్చాయి. అయినప్పటికీ, మంచు ఫ్యామిలీతో పాటు సినీ పరిశ్రమకు చెందిన కొందరు ప్రముఖులు అప్పటి అధికార పార్టీకి మద్దతు ప్రకటించారు.ప్రస్తుతం, మంత్రి లోకేశ్‌తో మంచు విష్ణు సమావేశం అయ్యినప్పుడు, వారి మధ్య సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి చర్చలు జరిగాయా లేదా మరే ఇతర అంశాలను వారు ప్రస్తావించారా అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. సర్వసాధారణంగా, సినిమా రంగానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవాలంటే, సంబంధిత రంగానికి చెందిన పలువురు ప్రముఖులతో సమావేశాలు నిర్వహించడం మౌలికంగా కనిపిస్తుంది. కానీ, కేవలం మంచు విష్ణు ఒక్కరే లోకేశ్‌ను కలవడం, ఈ సమావేశం ప్రత్యేకతను కలిగిస్తోంది. ఇది టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంచు విష్ణు, లోకేశ్‌తో సమావేశమయ్యిన తొలి సందర్భం కావడం కూడా ఆసక్తికరంగా మారింది.

గవర్నర్‌తో భేటీ.. అసలేం జరుగుతోంది?

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాజ కీయాలు విచిత్రంగా ఉంటాయి.శుక్రవారం రాత్రి గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు దాదాపు ౧గంటపాటు సమావేశమయ్యారు. అక్కడే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉన్నారు. ఏపీ రాజకీయాల గురించి వారంతా చర్చించుకున్నారన్నది అసలు సారాంశం.టీడీపీ పార్టీ వర్గాల నుంచి అందుకున్న సమాచారం మేరకు.. అమెరికాలో అదానీ కేసు వ్యవహారంపై చిన్నపాటి చర్చ జరిగినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలక వ్యక్తులకు నిధులు ఇచ్చినట్టు మీడియా కథనాల నేపథ్యంలో చర్చించారట. దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు ఇచ్చారన్నది అమెరికా ప్రభుత్వ ఆరోపణ.ఈ వ్యవహారంలో అప్పటి ప్రభుత్వ పెద్దలను విచారిస్తే ఏమైనా సమస్యలు ఉంటాయా అనేదానిపై ముఖ్యమంత్రి ఆరా తీశారట. ఆరోపణలు వచ్చినప్పుడు విచారణ చేపడితే అనుమానాలు తొలగించినట్టు అవుతుందని, లేకుంటే నేతలంతా ఒక్కటేనన్న భావన ప్రజల్లోకి వెళ్తుందని అన్నారట.గత ప్రభుత్వంలో సోలార్ విద్యుత్ ఒప్పందాల కాంట్రాక్టులను దక్కించుకునేందుకు అదానీ గ్రూప్ లంచాలు ఇవ్వజూపినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎంను విచారించాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి. ఈ విషయంలో గవర్నర్, మాజీ రాష్ట్రపతి నుంచి ఎలాంటి సమాధానాలు వచ్చాయనేది సస్పెన్స్‌గా మారింది.సోలార్ విద్యుత్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన అప్పటి అధికారులను రేపో మాపో విచారించే అవకాశమున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది. అధికారుల తర్వాత అప్పటి ప్రభుత్వ పెద్దను విచారించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇందులో నిజమెంత అనేది తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే.

అసలు రీజన్ అదేనా? ఏపీకి కంపెనీలు అందుకే రావడం లేదా?

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు కియా పరిశ్రమలో వేలాది మంది ఉపాధి పొందుతున్నారు. అయితే విశాఖలో ఆ తర్వాత పార్ట్ నర్ షిప్ సమ్మిట్ పెట్టారు. లక్షల కోట్ల పెట్టుబడులపై ఎంవోయూలపై సంతకాలు జరిగాయి. అయితే పరిశ్రమలు మాత్రం గ్రౌండ్ కాలేదు. అనుకున్నంతగా పారిశ్రామికాభివృద్ధి జరగలేదు.సంక్షేమ పథకాలపై ఆయన ఫోకస్ పెట్టారు. జగన్ ప్రభుత్వం కూడా విశాఖలో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ జరిగింది. అప్పుడూ అంతే. లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయంటూ ప్రకటనలు మాత్రం ఆర్భాటంగా చేశారు. 2019 నుంచి 2024 వరకూ పెద్దగా పరిశ్రమలు కూడా రాలేదు. విశాఖను రాజధానిని చేస్తామని ప్రకటించారు. అయినా సరే పరిశ్రమల స్థాపనలకు ఎవరూ ముందుకు రాలేదు. ఏపీలో విజయవాడ, విశాఖపట్నం మాత్రమే నగరాలుగా ఉన్నాయి. విజయవాడ వాతావరణ పరిస్థితులకు ఎవరూ ఉండలేని పరిస్థితి. ఎండ వేడమి ఎక్కువ. ఉద్యోగులు ఎక్కువగా విజయవాడ ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. అందుకే అక్కడ నివాసం ఉండటానికి, ఉద్యోగం చేయడానికి ఇతర ప్రాంత వాసులు ఇష్టపడరు. బెజవాడను పెద్ద పల్లెటూరు అంటారు. పేరుకు నగరమే కాని, పల్లెటూరు వాతావరణం ఎక్కువగా ఉంటుంది.క విశాఖ నగరం వాతావరణం పరంగా బాగానే ఉంటుంది. కాస్మోపాలిటన్ నగరం. అయితే అక్కడ ఉక్కపోత వాతావరణానికి ఇమడలేక చాలా మంది ఇష్టపడరు. సముద్రానికి పక్కనే ఉండటంతో ఎప్పుడూ తుఫాన్లు, వర్షాలతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. నాయకత్వాలు సమర్థవంతమైనా ప్రదేశాలు అనుకూలంగా లేకపోవడం వల్లనే పరిశ్రమలు ఎక్కువగా రాలేకపోతున్నాయని, నేతలు కూడా ఎంత ప్రయత్నించినా, ఎన్ని రాయితీలు ఇచ్చినా తీసుకురాలేకపోతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఎక్కువగా పూనే, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాన్నే కోరుకుంటున్నారు తప్పించి విజయవాడ, విశాఖలకు రావడానికి అంగీకరించకపోవడం వల్లనే పరిశ్రమల స్థాపన వేగంగా జరగడం లేదన్న అభిప్రాయం మాత్రం బలంగా ఉంది. మారి రానున్నకాలంలో ఈ పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశముందేమో చూడాలి.

సీఎం ఎవరు : డిసెంబరు 5న కొలువుతీరనున్న 'మహాయుతి' సర్కారు..

మొదటి పేజి తరువాయి

ఇక డిసెంబరు 5న ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో సీఎం ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని బీజేపీ వర్గాలు తెలిపాయి. మహాయుతి కూటమిలోని బీజేపీ, ఎన్‌సీపీ,శివసేనలకు మంత్రి పదవుల కేటాయింపుపైనా డిసెంబరు 2కల్లా క్లారిటీ వస్తుందని అంటున్నారు.మహారాష్ట్ర హోంశాఖ, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలను మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే ఆశిస్తున్నారు. అయితే హోం శాఖను తన వద్దే ఉంచుకుంటానని దేవేంద్ర ఫడ్నవిస్ వాదిస్తున్నారు. దీంతో అలకబూనిన షిండే తన సొంతూరికి వెళ్లిపోయారు. మహాయుతి కూటమిలోని ముఖ్య నేతల సమావేశానికి సైతం ఆయన గైర్హాజరయ్యారు. ఇంకొన్ని గంటల్లో మీడియా సమావేశం నిర్వహించి షిండే కీలక ప్రకటన చేస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి.మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 288 సీట్లు ఉన్నాయి. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 230 సీట్లను మహాయుతి కూటమి కైవసం చేసుకుంది. బీజేపీ 132 సీట్లను, శివసేన (షిండే) 57, ఎన్సీపీ (అజిత్) 41 సీట్లను సాధించాయి.

వైసీపీ హార్డ్‌కోర్ కేడర్ డీలా.. కలిసిరాని నేతలు...

గుంటూరు : వైసీపీకి కాలం కలిసి రాలేదా? ఏ అంశం ఎత్తుకున్నా బూమరాంగ్ అవుతోందా? పార్టీ నుంచి కీలక నేతలు గుడ్ బై చెప్పేయడంతో కేడర్ డీలా పడిందా? కార్యకర్తలను కాపాడుకునేందుకు కొత్త ప్లాన్ సిద్ధం చేశారా? అవుననే అంటున్నాయి పార్టీ వర్గాలు.అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ పరిస్థితి దారుణంగా తయారైంది. ఏరి కోరి నేతలకు పదవులు ఇచ్చారు జగన్. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నేతలు ముఖం చాటేస్తున్నారు. కొందరైతే పార్టీకి రాం రాం చెప్పేస్తున్నారు. దీంతో ఏం చెయ్యాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయింది కేడర్.కొద్దిమంది నేతలు కలిసిరావడం లేదు. పార్టీ పరిస్థితి గమనించిన జగన్, నేరుగా రంగంలోకి దిగుతున్నారు. జగన్ జనంలోకి వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. సంక్రాంతి తర్వాత వారంలో రెండు రోజుల పాటు జిల్లా పర్యటనలు చేయనున్నారు.పార్లమెంట్ యూనిట్‌గా ప్రతి బుధ, గురువారం జిల్లాల్లో ఉంటూ కార్యకర్తలతో మమేకం కానున్నారు అధినేత. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు.. నష్టాలు ఉంటాయని, పోరాట పటిమతో ముందుకు సాగాలని కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు.'కార్యకర్తలతో జగనన్న.. పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం' పేరుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు-నేను-దేవుడు అని పదే పదే సభల్లో చెప్పేవారు జగన్. కార్యకర్తలను పక్కనపెట్టేశారు. దీంతో కొందరు దిగువ స్థాయి నేతలు మండిపడిన సందర్భాలు లేకపోలేదు.చెదిరిపోయిన కేడర్‌ను మళ్లీ ఒక తాటిమీదకు తెచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కేడర్ మళ్లీ పాత గూటికి చేరుకుంటుందా? అన్నదే అసలు పాయింట్. నేతలు కొంతమంది జనసేన వైపు, మరికొందరు టీడీపీ వెళ్లిపోయారు. వారితోపాటు కొంత కేడర్ వెళ్లిపోయింది. దీంతో వైసీపీ హార్డ్‌కోర్ కేడర్ డీలా పడిపోయింది.ఇంకోవైపు అటు అధికార టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలను కేడర్‌ను పెంచుకునే పనిలో పడ్డాయి. మెంబర్ షిప్‌కు కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. కార్యకర్తలకు ఇన్యూరెన్స్ స్కీమ్‌ని వర్తింప చేస్తున్నారు. ఈ క్రమంలో వైసీపీ కేడర్ నిలబడుతుందా? అధికార పార్టీకి ధీటుగా వైసీపీ కూడా కార్యకర్తలకు సదుపాయాలు కల్పిస్తుందా? లేదా అన్నది చూడాలి.

ఒంగోలు :స్పా సెంటర్‌లో క్రాస్ మసాజింగ్..

మొదటి పేజి తరువాయి

యువతులు పరారయ్యారని స్థానికులు అంటున్నారు. దీంతో వీ2 స్పా సెంటర్ నిర్వాహకులపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ స్పా సెంటర్‌కుఎవరెవరు వెళ్లారు అనే వివరాలను సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

ఈగల్ రెడీ..

ఈగల్ అంటే "ఎలైట్ యాంటీ- నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్".ఇది ఏపీ పోలీస్ శాఖలో ఏర్పాటైన కొత్త వ్యవస్థ.లగంజాయి సాగు, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టడమే దీని పని.దీని ఏర్పాటుపై ఏపీ హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈగల్ టీమ్‌కు ఐజీ ఆకే రవికృష్ణ సారథ్యం వహిస్తారు. ఈయన గతంలో గుంటూరు, కర్నూలు జిల్లాల్లో ఎస్పీగా, ఇంటెలిజెన్స్ బ్యూరోలో పనిచేశారు.ఈగల్ విభాగం కోసం అమరావతిలో రెండు స్టేషన్లు ఉన్నాయి.విశాఖపట్నం, పాడేరు కేంద్రాలుగా మరో రెండు రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేశారు.మాదక ద్రవ్యాలపై ఫిర్యాదుల స్వీకరణ కోసం టోల్ ఫ్రీ నంబర్ 1972ను ఏర్పాటు చేశారు. అమరావతిలో ఏర్పాటు చేసిన ఈ కాల్ సెంటర్ 24 గంటలపాటు పనిచేస్తుంది.నార్కోటిక్స్ పోలీసు, నార్కోటిక్స్ కంట్రోల్ విభాగాల్లో మొత్తం 450 మంది సిబ్బంది పని చేస్తారు.ప్రధాన కార్యాలయంలో 200 మంది, జిల్లాల్లోని విభాగాల్లో 181 మంది పనిచేస్తారు.ఈ విభాగాల్లో పనిచేసేందుకు పోలీసు సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకుంటారు. వారికి ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తారు.ఈగల్ విభాగంలో పనిచేసే పోలీసు సిబ్బందికి అదనపు ప్రోత్సాహకాలు లభిస్తాయి.

"మీకోసం నా ఇల్లు, ఆఫీసు తెరిచే ఉంటాయి"..

మొదటి పేజి తరువాయి

ఏ సమస్య వచ్చినా తనను కలవాలని ప్రజలకు సూచించారు. "మీ నుంచి నేర్చుకోవడానికి, వినడానికి నేను రెడీగా ఉన్నాను. మీ సమస్యల గురించి లోతుగా అర్థం చేసుకోవడానికే నేను సిద్ధంగా ఉన్నాను" అని ఆమె తెలిపారు."రాత్రివేళల్లో వయనాడ్‌లోని పలు ప్రాంతాల్లో ప్రజల రాకపోకలపై బ్యాన్ అమల్లో ఉంది. నియోజకవర్గంలోని పలు ఏజెన్సీ ఏరియాల్లో మనుషులపై జంతువుల దాడులు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. మెరుగైన వైద్య, విద్యా సేవలను ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సమస్యలన్నీ నాకు తెలుసు. ఇంకా ఏమైనా సమస్యలున్నా చెప్పండి. వాటి పరిష్కారానికి నా వంతుగా పోరాడుతాను. అవసరమైతే మీ ఇళ్లకు వచ్చి సమస్యలు తెలుసుకుంటాను. నన్ను గెలిపించినందుకు.. మిమ్మల్ని నిరాశపర్చను" అని వయనాడ్ ప్రజలకు ప్రియాంక హామీ ఇచ్చారు. "2019 నుంచి 2024 జూన్ వరకు వయనాడ్‌కు ఎంపీగా నా సోదరుడు రాహుల్ గాంధీ సేవలు అందించారు. ఇప్పుడు ఆయనకు వయనాడ్ ప్రజలు దూరం అవుతున్నారు. నేను కూడా మీ కోసం శాయశక్తులా పనిచేస్తాను. మీకు బలమైన, మెరుగైన భవిష్యత్తును నిర్మించడానికి అందుబాటులో ఉన్న ప్రతీ వనరును వాడుకుందాం" అని ప్రియాంక తెలిపారు.2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్, రాయ్‌బరేలీ స్థానాల నుంచి ఎంపీగా గెలిచారు. అయితే ఆయన రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా కంటిన్యూ కావాలని డిసైడయ్యారు. దీంతో వయనాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ ఇటీవలే ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ బైపోల్‌లో ప్రియాంకాగాంధీ దాదాపు నాలుగు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఆమెకు మొత్తం 6.22 లక్షల ఓట్లు పోల్ అయ్యాయి. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ సాధించిన మెజారిటీ కంటే ఇది చాలా ఎక్కువ.

ఆసిఫాబాద్ లో రైతుపై దాడి చేసిన పెద్దపులి

న్యూఢిల్లీ ::చేనులో పత్తి ఏరుతున్న యువతిపై దాడి చేసి మట్టుబెట్టిన మరుసటి రోజే పెద్దపులి ౨రోసారి దాడి చేసింది. ఈసారి ఓ రైతుపై తన పంజా విసిరింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ రైతు సురేశ్ ను గ్రామస్థులు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సురేశ్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో ఆసిఫాబాద్ జిల్లాలోని గ్రామాల ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. రైతులు పొలం పనులకు వెళ్లాలంటేనే జంకే పరిస్థితి నెలకొంది.సిర్పూర్ మండలం దుబ్బగూడకు చెందిన రైతు సురేశ్ పై శనివారం ఉదయం పులి దాడి చేసింది. చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో పులి పారిపోయింది. ఈ దాడిలో సురేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామస్థులు అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా, గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే యువతి శుక్రవారం నాడు పులి దాడిలో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.దీంతో గన్నారం సహా 15 గ్రామాల్లో అటవీశాఖ అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. ఈద్గాం, నజ్రాల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్ ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు గుర్తించారు. పులిని బంధించేందుకు ఎక్కడికక్కడ బోనులు, పులి కదలికలను గుర్తించేందుకు కెమెరాలను ఏర్పాటు చేశారు. అటవీ ప్రాంతానికి దగ్గర్లో ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 7 గంటలకు ముందు, సాయంత్రం 5 గంటల తర్వాత ఇంట్లో నుంచి బయటకు రావద్దని హెచ్చరించారు. కొన్

సింహగర్జనకు తరలిన మాల మహానాడు నాయకులు

వలిగొండ మండల రిపోర్టర్ వెంకటరెడ్డి (శుభోదయం న్యూస్): మాలల ఆత్మగౌరవం కోసం వలిగొండ మండలంలోని అన్ని గ్రామాల నుండి మాల మహానాడు నాయకులు హైదరాబాదులో జరుగు మాలల సింహగర్జనకు తరలి వెళ్లారు.ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాలల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేందుకే మాలల సింహంగర్జనకు వెళ్తున్నామని తెలిపారు.మాలలపై దుష్ప్రచారం చేస్తున్న మాలలు శాంతియుతంగా సభను నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్,ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, బుంగ శేఖర్,ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్,సహాయ కార్యదర్శిలు కట్ట సురేష్,వలమల్ల బిక్షపతి,సంస్కృతిక కార్యదర్శి కూచిమల్ల కుమార్,కమిటీ సభ్యులు,జిల్లా,రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కిష్టయ్యకి నివాళులునీల నాగరాజ్ ముదిరాజ్

బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) :జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా ప్రాంతంలోని కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య అని,తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు,ఆత్మబలిదానాలు చూసి చలించిపోయి పోలీస్ వృత్తిలో ఉండి కూడా తన కుటుంబం కంటే తెలంగాణ రాష్ట్రమే ముఖ్యం అంటూ కామారెడ్డి లో సెల్ టవర్ ఎక్కి రివాల్వర్ కాల్చుకొని అమరుడయ్యాడని అన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమ చరిత్రలో తొలి అమరుడు శ్రీకాంతాచారికి బదులుగా కానిస్టేబుల్ కిష్టయ్య పేరును చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.శ్రీకాంతాచారి డిసెంబర్ 3 న మరణిస్తే కిష్టయ్య డిసెంబర్ 1 నాడే ఆత్మబలిధానం చేసుకున్నాడని పేర్కొన్నారు.అలాగే కామారెడ్డి జిల్లాను కానిస్టేబుల్ కిష్టయ్య జిల్లాగా మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ నాయక్,శ్రీధర్ శర్మ,రమేష్, రాజేందర్, మోహణాచారి,రవితేజ,ఆంజనేయులు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణ మన కర్తవ్యం గా పని చేయాలి : బెల్లంపల్లి ఎసిపి రవికుమార్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్‌దారా రాజేశం-(శుభోదయం న్యూస్) : మంచిర్యాల జిల్లాబెల్లంపల్లి,మందమర్రి సర్కిల్ కు ఇటీవల ట్రైనింగ్ పూర్తిచేసుకున్న 49 మంది పోలీస్ కానిస్టేబుళ్ళ కేటాయించబడిన వారిని మందమర్రి కి 23, బెల్లంపల్లి సర్కిల్ 29గా కేటాయించి సర్కిల్ కార్యాలయలలో పరిచయ కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపి నూతన కానిస్టేబుల్లకి విధుల పట్ల అంకితభావంతో ఉండాలని,విధుల నిర్వర్తించే క్రమంలో ఎటువంటి రాజీ పడకూడదని, శాంతిభద్రతలు నిర్వహించడంలో తమదైన పాత్ర నిర్వహించాలని, ప్రజల రక్షణ మన కర్తవ్యం గా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమరి సర్కిల్ కార్యాలయంలో సిఐ శశిధర్ రెడ్డి,మందమర్రి ఎస్సై రాజశేఖర్,కాసిపేట ఎస్ఐ.ప్రవీణ్,రామకృష్ణాపూర్ ఎస్ఐ. రాజశేఖర్, దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు మరియుబెల్లంపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయంలో బెల్లంపల్లి రూరల్ సిఐ అష్టలుద్దీన్, బెల్లంపల్లి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దేవయ్య,బెల్లంపల్లి రెండవ పట్టణ ఎస్ ఐ మహేందర్, తాళ్ళగురిజాల ఎస్సై రమేష్ మరియు నెన్నెల ఎస్ఐ. ప్రసాద్ పాల్గొన్నారు.

మందమర్రి పట్టణంలో అర్ధ రాత్రి ఆపరేషన్ చబుత్ర

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ దార రాజేశం-(శుభోదయం న్యూస్): మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోయువకులు అర్ధరాత్రి రోడ్లపై అకారణంగా కనిపిస్తే చర్యలు తీసుకుంటామని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి హెచ్చరించారు.అర్ధరాత్రి మందమర్రి పట్టణం లో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యం లో మందమర్రి సర్కిల్ పరిధిలోనీ అయిదుగురు ఎస్సైలు,25 మంది సిబ్బంది సహాయం తో మొత్తం 05 పెట్రోలింగ్ పార్టీలుగా మందమర్రి పట్టణాన్ని అష్టదిగ్బంధం చేశారు. రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 35 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేశారు. వీరందరి నుంచి 15 బైకులు,1 కార్ స్వాధీనం చేసుకున్నారు.మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన 03 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ఆవారా ఆకతాయిలకు కౌన్సిలింగ్ భాగంగా అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై పోలీసులు ఫోకస్ పెడుతున్నారు. తప్ప తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతూ.. గొడవలు సృష్టిస్తున్న, అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించమని సిఐ హెచ్చరించారు.

మద్యం మత్తులో వ్యక్తిపై దాడి చేసిన విలేకరిపై కేసు..

రేగొండ , మండల రిపోర్టర్:-మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో మద్యం మత్తులో తోటి విలేకరిపై దాడి చేసిన ఓ పత్రిక విలేకరిపై కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్ తెలిపారు. వారం రోజుల క్రితం మండల కేంద్రంలో పోచంపల్లి గ్రామానికి చెందిన గంగిరేణి రమేష్ ఫుల్లుగా మద్యం సేవించి పానీపూరి బండి దగ్గర మార్త రాజు పానీ పూరి తింటుండగా అకారణంగా అక్కడికి వచ్చి బూతులు తిడుతూ, కాళ్లతో, చేతులతోనే చితకబాదాడు. దీంతో మార్తరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రమేష్ పై ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

ఘనంగా కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్): పోలీసు కిష్టయ్య ముదిరాజ్ 15 వ వర్ధంతి సందర్భంగా లింగంపేట మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ ఆలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగ నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ విగ్రహాన్ని ప్రతీ జిల్లా కేంద్రంలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కిష్టయ్య స్మరకార్థం ట్యాంక్ బ్యాండ్ పై ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులు, కలిసి కట్టుగా అమరులై వీరుల ఆశయాల సాధన కోసం ప్రతీ జిల్లా కేంద్రంలో ముందుండి నడిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సాధన కోసమే ప్రాణాలర్పించిన ప్రజా వీరులను భవిష్యత్ తరాలకు,అందించటానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు దాసరి సాయికుమార్, లింగంపేట్ చెదురు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దుర్గెట్టి అశోక్, మండల ముదిరాజ్ సంఘం నాయకులు క్రాంతి కుమార్, అనిల్ కుమార్, పర్వయ్య, సంగమేశ్వర్, శ్రీనివాస్, సాయికుమార్, కిషన్, బాలయ్య, వెంకటి, సంగయ్య, సత్యం, సాయిలు తదితర నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఉత్తమ బ్లడ్ మోటివేటర్ అవార్డు అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు. జమీల్ అహ్మద్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్):-ఎల్లారెడ్డినియోజకవర్గంలోని తాడ్వాయి మండలకేం ద్రం సంగోజివాడి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయు డిగా విధులు నిర్వహిస్తున్న రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జమీల్ అహ్మద్ ఉత్తమ బ్లడ్ మోటివేటర్ అవార్డును అందుకున్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆయనకు అవార్డును అందజేశారు. అవార్డు అందుకున్న జమీల్ అహ్మద్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దీనికి సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల ప్రొఫెసర్ డాక్టర్ ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

కౌలాస్ నాలా ప్రాజెక్టును సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- జుక్కల్ నియోజకవర్గం లోని కౌలాస్ నాలా ప్రాజెక్టుని ఆదివారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రజిత వెంకటరామిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కౌలాస్ నాలా ప్రాజెక్టు కు దిగువన ఉన్న విట్లల్వాడి, సావర్గావ్ పలు గ్రామాలలోని ఆరుతడి పంటలు కందులు, జొన్నలు, గోధుమలు ఆరుతడి పంటలను పరిశీలించారు. ఆయనతోపాటు దిశ డైరెక్టర్ దేశముఖ్ రాజు, మాజీ జెడ్పిటిసి సామెల్, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శకావతలి, పట్టణ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, బిక్కనూర్ సంజీవరెడ్డి, అడవి లింగాల శ్రీనివాసరెడ్డి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీజీ కాలేజ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు

రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : ఆత్మీయ అన్నలు మాచర్ల వేణు, హేమ సుందర్ ల వీడ్కోలు కార్యక్రమం ఈ రోజు పీజీ కాలేజ్ గ్రౌండ్లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సందర్భంగా పీజీ కాలేజ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం మధు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ (రైటర్ గా) విధులు నిర్వహించి 1 టౌన్ కి పరిధిలోని అన్ని వర్గాల ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, వ్యాపార వాణిజ్య వర్గాలకు అందరివాడిగా ఈ ప్రాంతంలో మంచి మనిషి గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మాచర్ల వేణు గౌడన్న గారు భూపాలపల్లి కి బదిలీపై వెళ్లడం బాధాకరమని వారు ఇక్కడి లాగానే వెళ్ళిన చోట కూడా మంచి పేరు తెచ్చుకోవాలని రాబోయే భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం..ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి,పుసాల శ్రీధర్, ఈదునూరి నర్సింగ్,సురేందర్, యోగ గురువులు అన్నపూర్ణ, శంకర్ గౌడ్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర,రఫిక్,రాజన్న,రామ్మోహన్, సదానందం, శ్రీనివాస్,రమేష్,రాకేష్, భూమేష్,జగన్,శంకర్, ప్రభాకర్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

టిప్పు సుల్తాన్

274వ జయంతి దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం

ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో

గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) : స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిపై మొట్టమొదటిగా కదం తొక్కిన హజరత్ టిప్పు సుల్తాన్ 274 వ జయంతి దినోత్సవం సందర్భంగా రామగుండం కార్పొరేషన్ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని స్థానిక లేబర్ కోర్టు దగ్గర నూరాని అరబిక్ స్కూల్లో ఆదివారం రోజున మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ హాజరయ్యారు, హాజీ అలీ ఈ సందర్భంగా మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానమని, తల్లిదండ్రులు జన్మనిస్తే మీ రక్తదానం పునర్జన్మనిస్తుందని తెలిపారు. రక్తదానం ప్రమాద బాధితుల ప్రాణాలను నిలబెడుతుందని, రక్తం అందించడమే అసలైన మానవత్వం అని, అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది అన్నారు. కుల మతాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులకు షేక్ హాజీ అలీ అభినందనలు తెలియజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ట్రస్టు వైద్యులు, పట్టణ ప్రముఖులు, యువకులు, రక్త దాతలు, రక్తదానం శిబిరంలో దాదాపు 150 మందికి పైగా దాతలు రక్తం ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీరు జాకీర్ అలీ, ఉపాధ్యక్షులు సయ్యద్ జానీ యార్డ్స్, జాకీర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ షేక్ హుస్సేన్ (బాజీ), జాయింట్ సెక్రెటరీ మోబిన్, హుస్సేన్, కోశాధికారి మోయిన్, చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మునివర్, సభ్యులు అడ్వకేట్ శానవాస్, రియాజ్ బేగ్, ఖాసీం, షరీఫ్, లేఖత్, మీరు ఫయాజ్ అలీ, తాజ్, టిప్పు, అష్టల్, రహమత్, షఫీ ఆటో, సయ్యద్ గౌస్.. తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి టీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య

గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో టిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ పట్టుభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై గత 18 సంవత్సరాల నుండి నిరంతరం పోరాటం చేస్తున్నామని ఉపాధ్యాయులు అధ్యాపకులు అందరి మద్దతుతోటే బరి లో నిలుస్తున్నారు తప్పకుండా అందరూ ఆదరించి మీ అమూల్యమైన ఓటును వేయగలరని వేడుకుంటున్నాను ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్.టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, టిఎల్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు తాయోద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు పావని శ్రీనివాస్, కార్యదర్శులు కేశవరెడ్డి, పత్తి రాజిరెడ్డి, ఆర్ఎస్ మూర్తి బాలరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ను మర్యాదపూర్వకంగా మరియు టి పి టి ఎఫ్ నాయకులను కలవడం జరిగింది ఈ కలవడం రాజకీయాలకు అతీతంగా స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను అందరి మద్దతు కోరుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి దూసుకుపోతున్న పోకల నాగయ్య.

సత్ప్రవర్తనతో మెలగకుంటే ఖటినచర్యలే - రౌడీషీటర్లకు డిఎస్పిహెచ్చరిక

కావలి, (శుభోదయం న్యూస్) : రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుంటే ఖటినచర్యలు తప్పవని కావలిడిఎస్పీశ్రీధర్ హెచ్చరించారు. ఆదివారం డి.ఎస్.పి కార్యాలయం వెనకఉన్న పోలీస్ గెస్ట్ హౌస్ లో కావలిటౌన్, టూటౌన్ , రూరల్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగాడిఎస్పీమాట్లాడుతూ కావలిలో రౌడీయిజంచేస్తేచూస్తూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. రౌడీషీటర్లుఅల్లర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితేచట్టపరమైనచర్యలు తప్పవన్నారు. చెడునడతకలిగిన రౌడీషీటర్లపైనిత్యంపోలీసునిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకువిఘాతంకలిగిస్తే ఉపేక్షించేదిలేదని,రౌడీషీటర్లుగా నమోదైనప్రతిఒక్కరూసంబంధితపోలీసుస్టేషన్లలోసంతకాలుచేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకువెళ్లేసమయంలో స్టేషన్ అధికారిఅనుమతితప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ఏదైనాఅనుమానం వస్తేవెంటనేఅదుపులోకితీసుకుని బైండోవర్‌చేస్తామన్నారు. గంజాయి, మహిళలను, ప్రజలను ఇబ్బందిపెట్టినవారిపైకఠిన చర్యలుతీసుకుంటామని,సంవత్సరంరోజులుబెయిల్ కూడాఇవ్వని పీడియాక్ట్ పెట్టడంజరుగుతుందన్నారు.చట్టాలుబలంగాఉన్నాయని, సత్ప్రవర్తనకలిగివుంటే రౌడీ షీట్లనుఎత్తివేస్తామని,సమాజంలోమంచిగాజీవించేందుకుఅవసరమైనసహాయంచేస్తామన్నారు. పై కార్యక్రమంలోరెండోపట్టణ సీ.ఐ గిరిబాబు, రూరల్ సీఐ రాజేశ్వరరావు , ఎస్సైలుసుమన్, తిరుమలరెడ్డి, బాజిబాబు తదితరులుపాల్గొన్నారు.

పశు సంపద పెంపు పై ద్రుష్టి సారించండి
శ్రీకృష్ణదేవరాయలు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు

కారంపూడి, మండలం రిపోర్టర్ – కె. సాగర్ (శుభోదయం న్యూస్): రైతులు పశు సంపద ను పెంచుకోవాలని తద్వారా ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు . ఆదివారం పలనాటి వీరారాధన ఉత్సవాలలో రెండొవ రోజు ఐన రాయబారం లో భాగంగా ఆరు పళ్ళ విభాగపు ఎడ్ల బండలాగుడు బలప్రదర్శన పోటీలను మాచెర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి తో కలిసి ఎంపీ ప్రారంబించారు . ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పశువులను తమ

కుటుంబసభ్యుల వలె రైతులు చూసుకుంటారని అన్నారు . ఎడ్ల పందాల కోసమే కాకుండా పాడి పశువులను కూడా పెంచుకోవాలని సూచించారు . పలనాటి రైతుల దశాబ్దాల కల వరికే పూడి శెల . ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేయడమే తన లక్ష్యం అన్నారు . తనను రెండో సారి ఆశీర్వదించి పార్లమెంటుకు పంపారని పలనాటి ప్రజల, రైతుల ఆశయాలను నెరవేర్చడమే తన ముందున్న లక్ష్యమన్నారు . జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు . మాచెర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ 900 శతాబ్దాల చరిత్ర కలిగిన పలనాటి వీరారాధన ఉత్సవాలను ఘనముగా నిర్వయించుకోవడం అభినందనీయమన్నారు . కులమతాల కు అతీతం గురించి ఈ రోజు మాట్లాడుకోవడం కాదు , 900 సంత్సరాల క్రితమే మతసామరస్యాన్ని చాటి చెప్పి ఘనకీర్తి పొందిన పలనాడు ప్రాంతం ఇది అని అన్నారు . అనంతరం వీర్ల దేవాలయ ప్రాంగణం నందు చింతపల్లి గ్రామానికి చెందిన కాకతీయ స్కూల్ విద్యార్థిని విద్యార్థుల వేసిన కోలాట ప్రదర్శనను తిలకించారు . తొలుత వీర్ల అంకాలమ్మ తల్లి , చెన్నకేశవ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలోపంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, బోల్నేడి శ్రీను, చప్పిడి రాము, ఉన్నాం లక్ష్మీనారాయణ, గోరంట్ల నాగేశ్వరరావు, సర్పంచ్ సరస్వతి బాలు నాయక్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, కర్ణ సైదారావు, మోదీన్ సా, బుసా రామాంజనేయులు, గోళ్ళ సురేష్ యాదవ్, ఎస్సీ ఆర్ కృష్ణ, శంకర్, పూర్ణ, రాఘవ,షేక్ జానీ భాష, షేక్ నన్నేసా, తుపాకుల రత్తయ్య, బోల్నేడి హరికృష్ణ, కిలారి పవన్, అన్ని శాఖల అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ
సీసీ రోడ్ల నిర్మాణాలతో రూపురేఖలు మారనున్న గ్రామాలు

రెంటచింతల, మండల రిపోర్టర్– శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : గత వైకాపా సర్కారు నిర్లక్ష్యపు నీడలో మసకబారిన గ్రామాలకు ప్రస్తుతం సీఎం చంద్రబాబు చొరవతో వెలుగులు నిండుతున్నాయి. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తోంది. రహదారుల దుస్థితికి మోక్షం లభిస్తోంది. గత ఐదేళ్లుగా వైకాపా పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఇప్పుడు ఐదు నెలల్లోనే ప్రగతి వైపు పరుగులు తీస్తున్నాయి. గత 2014–19 కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అప్పట్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి మండల కేంద్రాలతో పాటు మారుమూల గ్రామాల్లో సైతం పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లను నిర్మించారు. అనంతరం అధికారం చేపట్టిన జగన్ హయాంలో రోడ్ల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారు. గ్రామీణ రోడ్లకు, అంతర్గత రహదారుల్లో గుంతలకు కనీసం తట్టెడు మట్టిని కూడా వేయలేని దుస్థితిలో రాజ్యమేలారు. బురద, గుంతల మయంగా మారిన గ్రామాల రోడ్లు

కూటమి ప్రభుత్వ చొరవతో సీసీ రహదారుల పనులతో రూపు రేఖలు మారుతున్నాయి. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ రహదారులు, డ్రైనేజీ కాల్వలు ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్దేశించడంతో పాటు నిధులు మంజూరు చేసింది. దీంతో మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. రెంటచింతలలోని చౌడమ్మ గుడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణం రూ. 25 లక్షలతో, సుబ్బన్న తోటలోని వెంకటేశ్వర స్వామి గుడి వద్ద రహదారి నిర్మాణానికి రూ. 15 లక్షలతో, రెండు పవిత్ర దేవాలయాల మధ్య ఏళ్ల తరబడి దుర్గంధమయంగా ఉన్న రహదారిని సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి.మండల కేంద్రమైన రెంటచింతలలో దశాబ్దాల తరబడి ఎదుర్కొంటున్న రోడ్ల దుస్థితికి కూటమి ప్రభుత్వం పాలనలో పరిష్కారం లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కోదండ రాముని సన్నిధిలో ఘనంగా జరిగిన కార్తీక వనభోజనాలు

ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సి ఎస్ పురం రోడ్డు నందు వెలసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం చివరి రోజున వైభవంగా శివలింగార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వరునికి మహిళలు పెద్ద ఎత్తున పూజలు అభిషేకాలు నిర్వహించారు.

అనంతరం కార్తీక సహపంక్తి వనభోజనాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండరామస్వామి ఆలయ చైర్మన్ కోట సురేష్ బాబు, గాయకవాడ శివాజీ రావు, పడుచూరి సుబ్బారావు, రామారావు, డి శివ శంకర్, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, కారం శెట్టి నారాయణ, ముప్పసాని రాఘవ, విశ్వనాధుని వెంగయ్య, విశ్వనాధుని రాజేంద్ర, సరాబు చంద్ర, పాబోలు శివ, దర్శి మస్తాన్ రావు, దర్శి వాసు, మంచి కంటి శంకర్, గాదంశెట్టి గురు, ఈనాడు గోపాల్, నారాయణ, కొత్తూరి లక్ష్మణ, సోమిశెట్టి నారాయణ, ఎలమంద, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఆ ప్రాంతం
ఒకే ప్రాంగణంలో నాలుగు ప్రార్ధన ఆలయాలు
హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ప్రదేశంఅదే పామూరు

ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సి ఎస్ పురం రోడ్డు నందు వెలసి ఉన్న నాలుగు ప్రార్ధన ఆలయాల్లో ఎన్నో ఏళ్లుగా పూజలు, పండుగ వేళ భారీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు.శ్రీ శ్రీ కోదండ రామాలయంసిఎస్ పురం రోడ్డు

అనగానే అందరికీ గుర్తొచ్చే ఆలయం శ్రీ కోదండరామ స్వామి ఆలయం. ఈ ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు, వివిధ పండుగలు, కార్తీక వనభోజనాలు వంటి కార్యక్రమాలు వేలాదిమంది భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. అన్ని వేడుకలకు అన్ని సామాజిక వర్గాల ప్రజలు భక్తులు పాల్గొనడం విశేషం. శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని దర్గా గడచిన 48 సంవత్సరాలుగా ఇదే ప్రాంగణంలో ఉన్న శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని గంధ మహోత్స వేడుకలు రంగ రంగ వైభవంగా ముఖ్యంగా కుల మతాలకతీతంగా ఇక్కడ నిర్వహించడం జరుగుతుంది. గంధ మహోత్సవంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు భక్తులు పాల్గొనడం ఇక్కడ విశేషం. శ్రీ శ్రీ మౌలాలి స్వామి దర్గాఎంతో పురాతనమైన చారిత్రాత్మకైన ఇదే ప్రాంగణంలో ఉన్న మరొక దర్గా శ్రీ శ్రీ మౌలాలి స్వామి దర్గా. ఈ దర్గాలో ప్రతి శుక్రవారం పూజలు, పండుగల వేళ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ దర్గాకు కూడా అన్ని సామాజిక వర్గాల ప్రజలు భక్తులు రావడం విశేషం.శ్రీ ఖాదర్ వలీ దర్గాఇదే ప్రాంగణంలో పురాతన శ్రీ ఖాదర్ వలీ స్వామి దర్గా ఉన్నది. ఈ దర్గాలో కూడా వివిధ పండుగలకు, ప్రత్యేక కార్యక్రమాలకు పూజలు నిర్వహిస్తారు. ఈ దర్గా ప్రార్థనల్లో పట్టణంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలు భక్తులు పాల్గొనడం విశేషం.నాలుగు ప్రార్ధన ఆలయాలు ఉన్న ఇసుమంతైన ఘటనలు లేకపోవడం గమనార్హంఒకే ప్రాంతంలో రెండు సామాజిక వర్గాలకు చెందిన ఆలయాలు ఉన్న ఇసుమంతైన చిన్న ఘటన కూడా ఈ ప్రాంతంలో జరగకపోవడం గమనార్హం. శ్రీరామనవమి వేడుకల రోజు ఆ ప్రాంతం మొత్తం షామియానాలతో డెకరేషన్లతో ఉండడం, రోడ్డుపైనే సీతారామచంద్రుల కళ్యాణం జరగడం, వేలాదిమందికి అన్నప్రసాద వితరణ జరుగుతుంది. వేలమంది తో జరిగే కార్యక్రమంలో కూడా అన్ని సామాజిక వర్గాల ప్రజలు పాల్గొనడం విశేషం. అలాగే శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని గంధ మహోత్సవ వేడుకలు భారీ స్థాయిలో జరుగుతాయి. గంధ మహోత్సవం రోజు ఆ ప్రాంగణమంతా డెకరేషన్లతో, షామియానాలతో నిండి ఉంటుంది. అలాగే వేలాదిమందికి దర్గా కమిటీ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుంది. ఒకే ప్రాంగణంలో నాలుగు ప్రార్థన ఆలయాలు ఉన్న ఏ రోజు ఎలాంటి వివాదాలు లేకపోవడం చెప్పుకోదగిన విషయం. కొన్ని ప్రాంతాల్లో రకరకాల కారణాలతో రకరకాల సామాజిక వర్గాల పేర్లతో వివాదాల పుట్టుకొస్తుంటే అందుకు పూర్తిగా భిన్నంగా పామూరులో అందరూ కలిసి అన్ని పండుగలు ఆనందంగా ఒకరి పండుగలో ఒకరి కలిసి చేసుకోవడం శుభ పరిణామంగా విశ్లేషించవచ్చు.

ఎయిడ్స్ కు నివారణే మార్గం

కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ (శుభోదయం న్యూస్):ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనలో చికిత్స కన్నా నివారణే మార్గమని మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కనిగిరి డివిజన్ కేంద్రం కనిగిరి లో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర

నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ,వైద్య ఆరోగ్య శాఖ ఐ సి టి సి ఎల్ ఎ సి సెంటర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు.అనంతరం స్థానిక కమ్యూనిటీ వైద్యశాల లో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని జాగ్రత్తలు పాటించాలన్నారు.నా ఆరోగ్యం నా హక్కు అనే వృత్తాంతంతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని పెన్షన్ సదుపాయం కూడా కల్పించిందని తెలిపారు.ఎయిడ్స్ వ్యాధి బారిని పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ కమ్యూనిటీ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సుబ్బయ్య అన్నారు.ఎయిడ్స్ వ్యాధి సోకిందని కృంగిపోకూడదని, వారికి అన్ని రకాల మందులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని, ఎయిడ్స్ బాధితులకు ధైర్యం నింపాలని సూచించారు. ఎయిడ్స్ బాధితులకు న్యాయపరంగా ఏదైనా సహాయ సహకారం అవసరమైనచో న్యాయ సేవాధికారి సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు తెలిపారు.హెచ్ఐవి, ఎయిడ్స్ పై సమాచారం, సలహాలు కొరకు జాతీయ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 కు కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చనని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐ సి టి సి ఎల్ ఎ సి కనిగిరి సెంటర్ స్టాఫ్ నర్సు రాజేశ్వరి న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, గుడ్ హెల్ప్ ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కదిరి బాబురావు విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే ర్యాలీ

చంద్రశేఖరపురం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : ఎయిడ్స్ పట్ల ప్రజలలో చైతన్యం కలిపించడానికి కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాల విద్యార్థులు చేతి పత్రాలను పట్టుకొని భారీ ర్యాలి నిర్వహించారు.ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా కళాశాల ప్రాంగణం నుండి శీలంవారిపల్లి గ్రామం వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియనివారికి వ్యాధి పట్ల తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గమని స్లోగన్ చెప్పి అవగాహన కలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి రఘుపతి,ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్,అసిస్టెంట్ ప్రొఫెసర్ పి శ్రీవిద్యా ,అధ్యాపకులు,అధ్యాపక సిబ్బంది విద్యార్థులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు
మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, రిపోర్టర్ జీ ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కమిషనర్ దానియెల్ జోసెఫ్ మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణ ప్రజలకు నీటి ఎద్దడని తీర్చేందుకు ప్రస్తుతం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కమిషనర్ దానియెల్ జోసెఫ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులల్లో గతంలో వినియోగంలో ఉండి ప్రస్తుతం వినియోగించకుండా ఉన్న బోర్లను పరిశీలించి వీలైనంత త్వరలోనే పట్టణ ప్రజలకు పుస్కాలంగా నీటిని అందించడం జరుగు తుందన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ ఎ ఈ కోటేశ్వరరావు,శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ మెప్మా సిబ్బంది కే రఘు కౌన్సిలర్ ఖరీమున్ ఖాసీంసా స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యాదవ ఆత్మీయ సమ్మేళన వనభోజనాల కార్యక్రమం లో పాల్గొన్న దద్దాల

కనిగిరి, రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి మండలం గొల్లపల్లిలో కాటమ రాజు గుడి దగ్గర ఏర్పాటు చేసిన కార్తీకమాస వన భోజనాల యాదవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కనిగిరి

వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు యాదవ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనభోజనాలకు రూ. 50000/– విరాళం ఇచ్చారు. తదనంతరం కాటంరాజు, గంగమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెన్నా వెంకటేశ్వర్లు,మద్దెబోయిన ఉమా మహేశ్వరి, చింత%శీ% శ్రీనివాసులు, గాలిబోయిన ధనుంజయ్, గొబ్బిళ్ల శ్రీను, తెల్లగడ్డం వెంకట్ రావు, దాసరి మాల్యాద్రి, దద్దాల రాములు, వేల్పుల వెంకటసుబ్బయ్య, పల్లపాటి బ్రదర్స్,యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

లాయల్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్) : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని లాయల్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ నిర్వాహకులు నూనె ప్రసాద్ ఆధ్వర్యంలో బాల బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న పలువురు, ప్రముఖులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ చికిత్స లేని కేవలం నివారణ మాత్రమే ఉన్న ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండి ఉండాలి అని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి అంటు వ్యాధి కాదని, దుస్తుల వినియోగం వల్ల ఒకరి నుంచి మరొకరికి సోకదని వార్నన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, బాల బాలికలు పాల్గొన్నారు

కనిగిరి సేవా భారతి ఆధ్వర్యంలో ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం

కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): సేవా భారతి కనిగిరి ఆధ్వర్యంలో కనిగిరిలో సిద్ధ ఆయుర్వేద యోగ (ఆక్యు ప్రెజర్) ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు చేశారు. డిసెంబర్ 6 శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొత్తపేట పరాశరభారతి స్కూల్ నందు సిద్ధ ఆయుర్వేద యోగ వైద్యం ద్వారా పరీక్షించి చికిత్స చేస్తారు.వెన్నుముక నొప్పి,మోకాళ్ళ నొప్పులు మెడనొప్పులు, భుజాలనొప్పులు, కీళ్లనొప్పులు,పక్షవాతం,లివర్ గాల్ బ్లాడర్ కిడ్నీ సమస్యలు కడుపునొప్పి,వినికిడి లోపం శ్రీ గురూజీ జైశ్రీరామ్ (హైదరాబాద్) ఆర్తో న్యూరో ఆక్యుప్రెజర్ శిబిరం నందు ఉచిత చికిత్స ద్వారా సమస్యలను పరిష్కరిస్తారని ఒక ప్రకటనల తెలిపారు. ముందుగా మీ పేర్లను మామిడి వెంకట సోమశేఖర్ సెల్ నెంబర్: 99485 04484,పైడిమర్రిప్రసన్నాంజనేయులు,సెల్ నెంబర్:98856 89857,అంబాల కిషోర్‌సెల్: 8897566401,భీమవరపు శ్రీనివాసులు సెల్ నెంబర్ – 8500329810. నమోదు చేసుకోగలరని సేవా భారతి కనిగిరి వారు కోరారు.

గుడిపాటిపల్లి పంచాయతీలో సిసి రోడ్ల ప్రారంభం

కనిగిరి, రిపోర్టర్ జి.ప్రసాద్ (శుభోదయం న్యూస్): వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి పంచాయతీలో సర్పంచ్ కటికల రిబ్బా వెంకటరత్నం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు ఇండియన్ బ్యాంకు వద్ద

నుండి సీసీ రోడ్డును ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామంలో రోడ్ల నిర్మాణం చురుగ్గా సాగుతుందని నాయకులు తెలిపారు త్వరగా సిసి రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కటికల అశోక్ గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు రెడ్డెం శ్రీనివాస్ రెడ్డి పెద్దన్న జక్కుల బాలరాజు పాపబత్తిని ఆదెయ్య శివ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్వతీపురం జిల్లా కార్యదర్శి బి.రవి కుమార్ ఎన్నిక

పార్వతిపురం మన్యం, జిల్లా ప్రతినిధి, బొద్దాన శ్రీనివాస్ (శుభోదయం న్యూస్):ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు విజయనగరం లో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ మహాసభల్లో నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ వలరాజు, నాసర్జీ కి పార్వతీపురం జిల్లా సమితి తరపున విప్లభివందనాలని తెలియజేశారు.అలాగే రాష్ట్ర కార్యవర్గంలోకి నాకు అవకాశం కల్పించిన,జిల్లా నాయకులకు మరియు రాష్ట్ర నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఉద్యమాల వేగుచుక్క ఏఐఎస్ఎఫ్ నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు.అలాగే భవిష్యత్తులో పార్వతీపురం జిల్లాలో గిరిజన యూనివర్సిటీ , మెడికల్ కళాశాల ,ఇంజనీరింగ్ కళాశాల ,కోసం భవిష్యత్తు పోరాటాలకి విద్యార్థుల్ని ఏకం చేసి సిద్ధం కాబోతుందన్నారు.అలాగే గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయని యెడల పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.పార్వతీపురం జిల్లా నుండి హరికృష్ణ మరియు మని రాష్ట్ర సమితి ఎన్నికయ్యారు,పలువురు అభినందనలు తెలియజేశారు.

కొప్పుల వెలమ సేవా సంఘం బొబ్బిలి భవనం నిర్మాణం చేసి కొప్పుల వెలమజాతికి అంకితం చేసిన నాయుకులు

విజయనగరం జిల్లా ప్రతినిధి, బొద్దాన శ్రీనివాస్(శుభోదయం న్యూస్): కులమునకు విశిష్టమైన సేవలు కొప్పల వెలమ సేవా సంఘమునకు గత ఐదు సంవత్సరాలు చేసిన శ్రీ డాక్టర్ కర్రీ సత్యనారాయణ, శ్రీ బలగ సాయి కృష్ణ, శ్రీ కోరుపల్లి రమణయ్యకి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించిన సన్మాన కార్యక్రమం నకు సంఘం అధ్యక్షులు లచ్చి పత్తినీ జగన్నాధం అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిధులు శ్రీ గొట్టాపు కృష్ణ మూర్తి, మారడ అప్పారావు, తెంటు సత్యం నాయుడు, పెద్దింటి రామినాయుడు, బొమ్మి కాశీ విశ్వనాదం,కొల్లి రామారావు, వంగపండు శ్రీరాములు నాయుడు, పోల వెంకట అప్పలనాయుడు బొబ్బిలి కొప్పల వెలమ సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు,వాలేటి తవిటి నాయుడు, ఎల్.కూర్మీ నాయుడు, దత్తి శివరాం నాయుడు, బొమ్మి తిరుపతి రావు, బలగ సింహాచలం, గంట సత్యనారాయణ, అల్లు శంకర రావు, రెడ్డి కృష్ణ మూర్తి, రెడ్డి దామోదర రావు, తాన్న వెంకటరమణ, మార్పిన చిన అప్పల నాయుడు నడిమింటి జోగి నాయుడు కోట ప్రకాశ్ మరియు అధిక మొత్తములో కొప్పలవెలమ బంధువులు హాజరై కార్యక్రమంను జయ ప్రదము చేసితిరి.

స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో వచ్చే తెలియని లింక్ లు క్లిక్ చెయ్యవద్దు



జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్

స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో వచ్చే తెలియని లింక్ లు క్లిక్ చెయ్యవద్దని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జిల్లా ప్రజలను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదివారం సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసినారు.ప్రజలు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఎస్పీ హెచ్చరించారు. ఆఫర్లు, లాభాల పేరుతో నమ్మించి సైబర్ నేరగాళ్లు. డబ్బులు కాజేస్తున్నారన్నారు. నకిలీ వెబ్ సైట్లతో లాభాల ఆశచూపి బ్యాంకు ఖాతాలు ఖాళీ చేస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో ఆన్ లైన్ స్టాక్ పెట్టుబడుల మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని ఒక వ్యక్తికి వాట్సాప్ లో స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ఓ లింక్ వచ్చింది. ఆన్లైన్ ట్రేడింగ్, ఐపీఓలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా అధిక లాభాలు వస్తాయని నమ్మించారు. దీంతో బాధితుడు తన ఆధార్, పాన్ కార్డ్ వివరాలతో ట్రేడింగ్ అకౌంట్ తెరిచాడు. మొదటగా సైబర్ కేటుగాళ్లు చెప్పిన విధంగా కొంత మొత్తం డిపాజిట్ చేశాడు. నకిలీ ట్రేడింగ్ ఖాతాలో లాభాలు వచ్చినట్లు చూపించారు. అది నమ్మిన బాధితుడు బల్క్ ట్రేడింగ్లో భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టాడు. ఒక వారం రోజులు స్టాక్స్ కలిగి ఉంటే, మంచి లాభాలు వస్తాయని మరోసారి నమ్మించారు. అనంతరం బాధితుడు లాభాలు కలిపి మొత్తం సుమారు రూ.40,00,000/- లక్షలు చూపించారు. ఆ డబ్బును విత్ డ్రా చేసుకునే ప్రయత్నం చేయడంతో సాధ్యం కాలేదు. విత్ డ్రా చేసుకోవాలంటే మరింత డబ్బు పెట్టుబడి పెట్టాలని, కమీషన్ ఇతర చార్జీల పేరుతో మరింత డబ్బు ట్రాన్స్ఫర్ చేయాలని ఒత్తిడి చేశారు. దీంతో మోసపోయానని గ్రహించి స్టేషన్లో పిర్యాదు చేసినాడు.జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ నేరాలు జరుగు విధానం గురించి అవగాహన ఉంటే చాలా వరకు నేరాలను తగ్గించవచ్చునన్నారు. వాట్సాప్, టెలిగ్రామ్ లలో వచ్చే అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. మోసపూరిత మాటలు విని ఇన్వెస్టిమెంట్స్ చేయడం వల్ల, అత్యాశతో చాలా మంది వారి విలువైన డబ్బును పోగొట్టుకుంటున్నారు. మీ అత్యాశ మోసగాళ్ళకు అవకాశంగా మారుతుందని తెలిపారు. సైబర్ కేటుగాళ్ళతో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్నారు. డబ్బులు ఎవరికి ఊరికేరావు. మీ కష్టార్జితం సైబర్ నేరస్థులకు పోనివ్వొద్దని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయడం ద్వారా పిర్యాదు చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను చాలా వరకు తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు.

ఆశయం గొప్పదైతే అంగవైకల్యం అడ్డురాదు.. కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ నోట శభాష్ రవిచంద్ర

వికలాంగుడు కుంభగిరి రవిచంద్ర స్ఫూర్తి పలువురికి ఆదర్శం

రవిచంద్రకు మండల ప్రజానీకం అభినందన వవెల్లువ

మర్రిపాడు, (శుభోదయం న్యూస్) : అంగవైకల్యం భగవంతుడు పెట్టిన పరీక్షలో విధి రాసిన విచిత్ర గాథలో నిలదొక్కి నిలబడి చుట్టూ ఉన్న సమాజానికి ఎదురీడి ముందుకు సాగాలంటే ఎంతో మనోధైర్యం గొప్ప సంకల్పం ఉంటేనే తప్ప నేటి సమాజంలో బ్రతుకు బరువే అని చెప్పుకోవచ్చు.. అటువంటిది పురిటిలోనే అంగవైకల్యంతో జన్మించిన బిడ్డను చూసి చంపేయాలనుకున్న తండ్రి.. చివరికి అంగవైకల్యంతో పుట్టిన బిడ్డను చూసి భార్యాబిడ్డను ఇద్దరినీ వదిలేసి వెళ్లిపోయాడు..చుట్టూ ఉన్న ప్రజలు అంగవైకల్యం ఉందని చిన్న చూపు చూశారు...అతి తక్కువ వయస్సులోనే అనేక అవమానాలను ఎదుర్కొని దిగమింగాడు.. అవిటితనాన్ని అంటిపెట్టుకొని జీవితంలో ఏం సాధించగలములే అని వెనుకడుగు వేయలేదు.. కష్టపడి చదివాడు.. తోటి విద్యార్థుల వేగతాళిని పక్కన పెట్టి తన జన్మ సార్థకతకు నిరంతరం కృషి చేస్తూ పట్టుదలతో చదివి తనలో ఉన్న నృత్య నైపుణ్యంను చిన్నతనం నుండి సమయ అనుకూలతను బట్టి ప్రదర్శిస్తూ వచ్చాడు.. ఏనాడూ తన అంగవైకల్యం తన ఆశయాలకు అడ్డు రాకుండా ఉండేలా పూర్తి మనోధైర్యాన్ని ఆత్మవిశ్వాసంతో అడుగుల ముందుకు వేస్తూ.. నేడు చలనచిత్ర పరిశ్రమలో డాన్స్ కొరియోగ్రాఫర్ లు ఐతే నేమి జూనియర్,సీనియర్ ఆర్ట్ ఆర్టిస్టుల అందరిని శభాష్ రవి చంద్ర అంటూ ప్రశంసలు అందుకుంటున్నారు. అతను మరెవరో కాదు నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల పరిధిలోని ఇర్లపాడు గ్రామానికి చెందిన కుంభగిరి రవిచంద్ర.. తల్లి గర్భం నుండి అంగవైకల్యంతో కుంభగిరి రవిచంద్ర జన్మించగా విషయం తెలిసిన తండ్రి వృత్తిలోనే చంపేయాలని నిర్ణయించుకుని భార్యాబిడ్డను వదిలేసి కనపడకుండా వెళ్లిపోయారు. జన్మనిచ్చిన కుంభగిరి జయమ్మ తల్లి బిడ్డకు ఉన్న అంగవైకల్యాన్ని తన పేగు బంధం ముందు ఒక సమస్యలాగే భావించలేదు. కూలి నాలి చేసుకుని బిడ్డను పోషిస్తూ బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూ వచ్చింది. తల్లిపడ్డ కష్టాన్ని కుంభగిరి రవిచంద్ర(24 సం") ప్రతిక్షణం పరిగణిస్తూనే ఎన్ని అవమానాలు ఎదురైన అన్నిటినీ ఎదుర్కొని నిలబడి ఇంటర్ వరకు విద్యాభ్యాసం చేస్తూ తనలో డాన్స్ పై ఉన్న ఇష్టాన్ని సమయం వచ్చినప్పుడల్లా ప్రదర్శిస్తూ సమయం దొరికినప్పుడల్లా హైదరాబాద్ వెళ్లి డాన్స్ కొరియోగ్రాఫర్స్ మరియు చలనచిత్ర జూనియర్ సీనియర్ ఆర్టిస్టుల దగ్గర తన టాలెంట్ను ప్రదర్శిస్తూ వారి నుండి శభాష్ రవిచంద్ర అనే మంచి పేరుని తెచ్చుకుంటున్నాడు. తనకున్న అంగవైకల్యాన్ని లెక్క చేయకుండా జీవితంలో ముందుకు సాకుతున్న కుంభగిరి రవిచంద్ర కి మండల వాసులు మున్ముందు మరెన్నో ఉన్నత స్థాయిలను అధిరోహించి ఒక స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు.

వార్షిక లక్ష బిల్వార్చన కార్యక్రమం

చీరాల, (శుభోదయం న్యూస్) : కార్తీక మాస అమావాస్య సందర్భంగా వార్షిక లక్ష బిల్వార్చన కార్యక్రమం పేరాల శివాలయం శ్రీ గంగ భ్రమరాంబ సమేత శ్రీ పునుగు రామలింగ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుంచి గణపతి పూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ,లక్ష బిల్వార్చన, సాయంత్రం నుండి అమ్మవారి దగ్గర కుంకుమ అర్చన, ఆకాశదీపం మరియు మంత్ర పుష్పం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కరంచేటి రాజశేఖర్ శర్మ, నగేష్, రాము , మస్తాన్,అమర్నాథ్ శర్మ ,చక్రవర్తి, సాయి కృష్ణ , సుబ్బయ్య,రవీంద్ర,విట్ట వెంకట్ , హర్ష వర్ధన్, ఇఓ కృప రావు , బాబీ శర్మ మరియు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డా .తాడివలస దేవరాజు, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫీజ్ రీ అంబార్స్మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టింది నువ్వు కాదా జగన్?! - దుయ్యబట్టిన మంత్రి డోల

టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) : ఫీజ్ రీ అంబార్స్మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టింది నువ్వు కాదా జగన్?! అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజు రీ అంబార్స్మెంట్ సకాలంలో చెల్లించడంలో విఫలమయ్యారని తద్వారా విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకోలేక ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులకు గురవడం జరిగిందని గుర్తు చేశారు. ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం కారణంగానే 11 సీట్లకు పరిమితమయ్యారని ఈసారి 1 సీటుకే పరిమితం అవుతారని ఎద్దేవ చేశారు. అదే కూటమీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా ప్రధానంగా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఎన్టీఆర్ భరోసా ఒకటని నొక్కి వ్యాక్యానించారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని సంస్కరణలను చేసి అర్హులైన పెన్షన్ దారులకు 4000/- రూపాయలు ప్రతినెల క్రమం తప్పక అందించడం జరిగిందన్నారు. ఇటువంటి పారదర్శక ప్రభుత్వంపై వైసిపి నిందలు వేయటం సరికాదని మంత్రి స్వామి హితవుపలికారు.

మేకలకాపరి హత్యకేసులో ముద్దాయి అరెస్ట్...

కావలి:(శుభోదయం న్యూస్):కొండాపురంమండలం గానుగపెంట కి చెందినమేకలకాపరి బంకా తిరుపాలుహత్యకేసులోనినిందితున్ని అరెస్టుచేసిరిమాండుకుపంపినట్లు కావలి డి.ఎస్.పి శ్రీధర్ తెలిపాడు.. ఆదివారంపట్టణంలోని స్థానిక డీ.ఎస్.పి కార్యాలయంలో కలిగిరి సీఐ వెంకటనారాయణతోకలిసినిర్వహించినమీడియాసమావేశంలో కేసువివరాలను డీ.ఎస్.పి వెల్లడించారు. గతనెల 27వతేదీన గానుగపెంటకిచెందినబంకా ధనమ్మ, తనభర్తబంకాతిరుపాలు కనిపించలేదనికొండాపురం పోలీస్ స్టేషన్ నందుఫిర్యాదు చేసిందన్నారు. ఫిర్యాదుమేరకు కొండాపురం ఎస్.ఐ వెంకట్రావు కలిగిరిసర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణఆధ్వర్యంలో రెండుబృందాలుగాఏర్పడి హత్య చేసినకావడిమల్లి అలియాస్ (గురునాథం మాల్యాద్రి)ను సత్య వోలువద్దఅరెస్ట్ చేసినట్లు తెలిపారు. ముద్దాయిఅదేఊరులో పశువులుకాస్తూఉండేవాడని, గత నెల27వతేదీ బంకతిరుపాలు గానుగపెంటఅడవిలోమేకలు మేపుకుంటూఉండగాఒక్కడే ఉండడాన్నిగమనించినముద్దాయి అతనిమేకలనుఎలాగైనా దొంగిలించాలనేఉద్దేశంతో తిరుపాలువద్దకువెళ్లిఅతనితో ఘర్షణకుదిగాడు. ముద్దాయివెంట తెచ్చుకున్నకత్తితో తిరుపాలుమెడ మీద, కుడివైపుకడుపులో పొడవుగాఅతనుఅక్కడికక్కడే చనిపోవడంజరిగిందనితెలిపారు.దొంగిలించినమేకలవిలువ సుమారు 2లక్షల ,30వేల రూపాయలుఉంటాయన్నారు.దొంగిలించినమేకలనుఇద్దరువ్యక్తులకు అమ్మేందుకుప్రయత్నించగావారిలో వారిలోఒకరికిఅనుమానంవచ్చి తనఫోన్ లో వీడియోతీస్తుండగా గమనించినముద్దాయి భయపడి మేకలనుఅక్కడేవదలిపరారైనాడు అనంతరంబుచ్చిపరిసర ప్రాంతాలలోసంచరిస్తున్నాడన్న పక్కాసమాచారంతోపోలీసులుగాలింపుచర్యలుచేపట్టడంతోభయపడ్డముద్దాయి ఆదివారంసత్యవోలు వీఆర్వో వద్దకువచ్చి లొంగిపోయారని డీ.ఎస్.పి తెలిపారు. ఈకేసులోముద్దాయినిఅరెస్ట్ చేసేందుకుశ్రమించిన కొండాపురం ఎస్ఐ వెంకట్రావు, ఎస్సై వీర ప్రతాప్ సిబ్బందినీ డి.ఎస్.పి అభినందించారు.

గుమ్మడిదలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రం ఉచిత ప్రదర్శన

గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): తెలంగాణ ఉద్యమమే శ్వాసగా ప్రత్యేక రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుడు మొట్టమొదటి తెలంగాణ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సంక్షేమ పాలన ఉద్యమ పోరాటం స్ఫూర్తిగా ఇటీవలే విడుదలైన కెసిఆర్ చిత్రాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్లో నేడు అనగా డిసెంబర్ 2వ తారీకు సోమవారం నుండి బుధవారం 4వ తారీకు వరకు ఉచిత ప్రదర్శన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువత అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ముఖ్యఅతిథిగా చేస్తున్నారు కావున పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు కెసిఆర్ అభిమానులు ఈ చిత్రాన్ని వీక్షించవలసిందిగా జిన్నారం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు నాయి కోటి రాజేష్ కోరుతున్నారు. ఈ చిత్రం నాలుగు సమయాలు ఆడనున్నాయి 11 ఎఎం మార్నింగ్ షో2 పీఎం మ్యాట్నీ షో 6 పీఎం ఫస్ట్ షో 9 పీఎం సెకండ షో ఆడనున్నాయి.

బీరంగూడలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్.

పటాన్చెరు(శుభోదయం న్యూస్):పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ మండే మార్కెట్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు సీజన్-8 ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కబడ్డీ పోటీలకు పటాన్చెరు బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్థానిక క్రీడాకారులను ప్రోత్సహించడం, యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంచడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు. క్రీడలు మన ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని సూచిస్తూ, అలాంటి యువతకు ఎల్లప్పుడూ నా మద్దతు ఉంటుంది, అని ఆయన తెలిపారు.

పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. తదనంతరం క్రీడాకారులు మాదిరి పృథ్వీరాజ్ కు శాలువా మెమొరండంతో ఘనంగా సన్మానించారు. మాదిరి పృథ్విరాజ్ మాట్లాడుతూ పటాన్చెరు యువత మరింత ఆసక్తి కనబరిచినట్లయితే, వారికి ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించడంలో తాను ముందుండి సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

బి హెచ్ ఈ ఎల్ మెట్రో కాలనీలో అన్య మతస్తులు నిర్వహిస్తున్న చర్చిని తొలగించాలి

బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిరసనలు

అమీన్పూర్: (శుభోదయం న్యూస్): అమీన్పూర్ మండలం పటేల్ గూడా పరిధిలోగల బిహెచ్ఈఎల్ మెట్రో కాలనీలో అన్య మత్తస్తులు నిర్వహిస్తున్న చర్చి ని తొలగించాలని ఈరోజు హిందూ బంధువుల ఆధ్వర్యంలో సానుకూలంగా నిరసనలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తూ తను మాట్లాడుతూ గత కొంతకాలంగా ఇండ్ల మధ్య జరుగుతున్న అన్యమత ప్రచారం, మత మార్పిడుల ను ఆపాలని కలసికట్టుగా పోరాటం చేస్తున్నాం. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అని మహానుభావులు అన్నట్టుగానే ఈరోజు మనకు ఫలితం కనిపించి%శీ%ది. ఇలాగే ప్రతి చోట అణచివేయ బడుతున్న హిందూ సోదరులు, వారి హక్కులకోసం ఇలాగే కలసి కట్టుగా పోరాటం చేయవలసిన తరుణ%శీ% ఆసన్నమైంది. అందరినీ అన్నిమతాలను గౌరవిస్తూనే మనహక్కులను కాలరాస్తున్న చోట ఇలాగే పోరాటం చేద్దాం. ప్రజాస్వామ్యం లో అందరూ సమానులే కానీ ఒకరి మనోభావాలను మరొకరు ఇబ్బందిపెట్టే పరిస్థితులు కల్పిస్తే ధీటుగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. అలాగే ప్రజాస్వామ్యయుతంగా పోరాటం చేస్తూ మన దేవాలయాలను,రక్షించుకుందాం. మన సంస్కృతిని సంప్రదాయాల జోలికివస్తే ఖబద్దార్ అని హెచ్చరిక చేస్తూ, మరింత ఐకమత్యంతో హిందూభందువులు ముందుకు రావాలని పిలుపునిస్తున్నాం. గత వారం నుండి నిరసనలు సానుకూలంగా తెలిపేయడంతో ఇక్కడ చర్చిని వారి యొక్క ప్రార్థనలను అడ్డుకోగలిగం కావున చర్చి పెద్దలు కూడా మా యొక్క నిరసన అర్థం చేసుకొని చర్చిని ఇక్కడ నిర్వహించకపోవడానికి వారికి కూడా మేము ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో హిందూ బంధువులు బిజెపి నాయకులు బిహెచ్ఎల్ మెట్రో ప్రజలు వివిధ కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

తెలంగాణ ముదిరాజ్ మండల యువజన కమిటీ ఎన్నిక అధ్యక్ష, కార్యదర్శులుగా బొజ్జం ప్రవీణ్, సాదు నగేష్..

రేగొండ , మండలం రిపోర్టర్ మంతెన సురేష్:-(శుభోదయం న్యూస్):రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల యువజన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మారబోయిన ధనుంజయ నియమించినట్లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ముదిరాజ్ మండల యూత్ మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల యువజన సంఘం అధ్యక్షులుగా దుంపిల్ల పల్లి గ్రామానికి చెందిన బొజ్జం ప్రవీణ్ ను నియమించి నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా కనిపర్తి గ్రామానికి చెందిన సాదు నగేష్ ను నియమిస్తూ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసినట్లు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు మారబోయిన ధనుంజయ తెలిపారు. కుల అభివృద్ధి కోసం యువకులు పనిచేయాలని మారబోయిన ధనుంజయ ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతనంగా నియామకమైన ముదిరాజ్ మహాసభ మండల యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, నగేష్ లు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన జిల్లా నాయకులకు, మండల నాయకులకు, కుల బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. కుల సంఘం అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా డైరెక్టర్ బోయిన తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు జంగేటి సుధాకర్, తిరుమలగిరి గ్రామ అధ్యక్షుడు పరిష రాజయ్య, రామన్నగూడెం గ్రామ అధ్యక్షుడు జంగేటి రవి, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు పరిష సురేష్, గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు బొమ్మ తిరుపతి, యూత్ అధ్యక్షులు దండేబోయిన సంతోష్ , నారాయణపురం మత్స్యశాఖ అధ్యక్షులు మొటం భద్రయ్య, బింగి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొజ్జం రవి, కుక్కల సాగర్, కులస్తులు పాల్గొన్నారు.

శ్రీ సాయి యాక్సిస్ హోమ్ కాలనీలో సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ శ్రీ సాయి యాక్సిస్ హోమ్ కాలనీలో 60 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పటాన్చెరు శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం

ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో ఏర్పాటవుతున్న నూతన కాలనీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. నూతన రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయల సొంత నిధులు ఖర్చు పెట్టడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీలా అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిదుర కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ వి జెడ్ పి హెచ్ ఎస్ లో వ్యాసరచన పోటీలు

వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్):తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఎస్ వి జెడ్ పి హెచ్ ఎస్ వలిగొండలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఇందులో ప్రథమ బహుమతి ఆర్ ఇందుప్రియ,ఎస్ వి జెడ్ పి హెచ్ ఎస్ వలిగొండ,ద్వితీయ బహుమతి కె,అక్షిత్,జెడ్పి హెచ్ఎస్ పహిల్వాన్ పూర్,తృతీయ బహుమతి కె శివ జెడ్ పి హెచ్ ఎస్ దుప్పెల్లిలు,గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ జగన్నాథరావు, ఎంఈఓ సుంకోజు భాస్కర్ఉపాధ్యాయులు ముక్కాముల మల్లేశం,గులాం జిలానీ,సింగపాక లింగయ్య , మహేశ్వర్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు .

క్రీడ పోటీలను లాంఛనంగా ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు జిఎంఆర్

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం బిహెచ్ఎల్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన

క్రీడా పోటీలను ఆదివారం లాంఛనంగా ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం క్రీడల ఏర్పాట్ల కోసం లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇక్బాల్, సత్యనారాయణ, శామ్యూల్, పద్మ, క్రీడాకారులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలని 3న ఖనిలో బిఆర్ఎస్ బంద్ పిలుపు.

4న ఖని బిఆర్ఎస్ కార్యాలయంలో నిరసన దీక్ష.... కోరుకంటి చందర్

రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్): గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిగా వస్తున్న గత ప్రభుత్వం అమృత్, సిఎం గ్రాంటు తదితర నిధులతో రామగుండం నియోజకవర్గంలో పలు అభివృద్ధి లో భాగంగా వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేసిందని, అవే నిధులతో ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్నామని పాలకులు ప్రజలను మభ్యపెడుతున్నారని చందర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో చిరు వ్యాపారులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా కూల్చివేతలు ప్రారంభించి రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుందరీకరణ రోడ్డు వెడల్పు పేరుతో వందలాదిమంది చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారని అభివృద్ధికి టిఆర్ఎస్ పార్టీ అడ్డుకోవడం లేదని అలాగాని చిరు వ్యాపారులకు నష్టం చేస్తే కోరుకునేది లేదని హెచ్చరించారు. చీర వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయ మార్గాలు చూపించిన తర్వాతే కూల్చివేతలు చేపట్టాలని, అందుకు ఇక్కడి పాలకుల వైఖరికి నిరసనగా మూడవ తారీఖున బంధు పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజా పాలన కాంగ్రెస్ నిరంకుశ పాలన ఏడాది అయిన సందర్భంగా ప్రజా సంబరాలు పేరుతో విజయోత్సవ సభలు పెట్టడం హాస్యాస్పదమన్నారు. గత ఏడాదిలో రైతులకు రుణమాఫీ చేయలేదని, తులం బంగారం కళ్యాణ్ లక్ష్మి ఇవ్వలేదని, పెన్షన్లు, మహిళలకు 2500, రైతుబంధు ఇవ్వనందుకు విజయోత్సవ సభలా అని అన్నారు. ఏడాది కాలంలో ప్రజలు రైతులు మహిళలు నిరుద్యోగులను మోసం చేసినందుకు కాంగ్రెస్ ప్రజాపాలన నిరంకుశ పాలన వైఖరికి నిరసనగా 4న గోదావరిఖని బిఆర్ఎస్ కార్యాలయంలో నిరసన దీక్ష చేపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయా రెడ్డి, గోపు ఐలయ్య యాదవ్, ఆముల నారాయణ, గాదం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలి, నారాయణదాసు మారుతి, మెతుకు దేవరాజ్, గుంపుల లక్ష్మి, ముద్దసాని సంధ్యారెడ్డి, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాల స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్):పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాపులపల్లి గ్రామ శివారు లో రహస్యంగా నిర్వహిస్తున్న కోడి పందాలు స్థావరంపై టాస్క్ఫోర్స్ పోలీసుల దాడి... ఏడుగురు పందెం రాయుళ్లు అరెస్టు... పరారీలో మరికొంతమందిఉన్నారు.13 పందెం కోళ్లు, 60 కత్తులు, 05 మొబైల్స్ మరియు 6530/- నగదు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

విజయవంతంగా ముగిసింది తెలంగాణ సృష్టి సంగమం రెండవ దశ

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ ఎసిఐసి-సిబిఐటి మరియు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టిజిఐసి) సంయుక్తంగా నిర్వహించిన తెలంగాణ సృష్టి సంగమం ఐడియాథాన్ రెండవ దశ విజయవంతంగా ముగిసిందిని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమం నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకత, మరియు సహకారాన్ని పురస్కరించింది. దేశవ్యాప్తంగా 76 బృందాలు మరియు 184 వ్యక్తులు పాల్గొని వ్యవసాయం, నీటి కొరత, మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి సృష్టి, విద్యుత్ ప్రాప్యత, విద్యా మరియు నైపుణ్యాభివృద్ధి, వ్యర్థాల నిర్వహణ, ఆరోగ్య సేవలు మరియు రవాణా సేవల వంటి సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించారు.ఈ దశలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది జూన్ సెషన్, ఇందులో పాల్గొన్నవారు తమ విప్లవాత్మక ఆలోచనలను నిపుణుల మరియు ఆగమేటర్ల ప్యానెల్ ముందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ఆవిష్కర్తలకు ప్రోటోటైప్ అభివృద్ధి నిధులు పొందడానికి సముచితమైన వేదికను అందించింది. నిధుల నిర్ణయాలు ప్రాజెక్టుల క్లిష్టత మరియు సమాజంపై వీటి ప్రభావం ఆధారంగా తీసుకోబడ్డాయి.ఈ కార్యక్రమం భారతదేశంలో స్థాయిని పెంచే గ్రాస్రూట్ ఆవిష్కరణలు మరియు ఔత్సాహిక వ్యవస్థలను ప్రోత్సహించే దిశగా ఆవిష్కరణ ప్రదర్శించింది. అలాగే, తెలంగాణను ఆవిష్కరణ మరియు అభివృద్ధి రంగంలో ఒక ప్రధాన కేంద్రంగా నిలిపింది.అనుభవజ్ఞులు మరియు విద్యార్థులు వరకు విస్తరించిన పాల్గొనేవారు, సుస్థిరత, ఆరోగ్యం, వ్యవసాయం, విద్య మరియు స్మార్ట్ టెక్నాలజీలు వంటి రంగాలలో ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ఆలోచనలను ప్రతిపాదించారు. ప్రముఖ పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు మరియు విధాన కర్తలు నుండి రూపొందిన జ్యూరీ వారు ప్రదర్శించిన ఆలోచనల గుణాత్మకత, వైవిధ్యం మరియు సామర్థ్యాన్ని అభినందించారు.ఈ సందర్భంగా, ఎసిఐసి-సిబిఐటి సీఈఓ డాక్టర్ సన్నీ అగర్వాల్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు యువతలో ఆవిష్కరణను ప్రోత్సహించి, వారు వాస్తవ సమస్యలను పరిష్కరించడంలో చైతన్యం కలిగిస్తాయని తెలిపారు. "తెలంగాణ సృష్టి సంగమం వంటి కార్యక్రమాలు ఆవిష్కరణ మరియు సహకార సంస్కృతిని ప్రోత్సహించడానికి కీలకమైనవి. ఈ దశ మన దేశంలో ఉన్న ప్రతిభను మాత్రమే హైలైట్ చేయలేదు, సమాజ సమస్యలను ఆచరణాత్మక పరిష్కారాలతో తేలికగా ఎదుర్కొనే సిద్ధతను కూడా చాటిచెప్పింది" అని చెప్పారు. కార్యక్రమం యొక్క రెండవ దశ చివరి దశకు దారితీయనుంది, ఇందులో ఎంపికైన బృందాలు నిపుణుల మెంటార్షిప్ మరియు మద్దతుతో తమ ప్రోటోటైప్లను మెరుగుపరుస్తాయిని తెలిపారు. సి బి ఐ టి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు ప్రసంగిస్తూ తెలంగాణ సృష్టి సంగమం విజయానికి ఇది మార్గదర్శకం, ఇది కొత్త ఆవిష్కరణ లు మరియు ఔత్సాహిక రంగం భవిష్యత్తుకు ఒక ఆశాకిరణంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమం పాల్గొనేవారికి తమ ఆలోచనలను ప్రభావవంతమైన వాస్తవాలకు మార్చడానికి అవసరమైన వనరులు మరియు మార్గదర్శకత్వాన్ని అందించిందిని తెలిపారు.

ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ధాన్యం కొనుగోలు పై అధికారుల తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందని అన్నారు. డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు/ ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని అన్నారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్ %ఉ% ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు. రోళ్ళ వాగు పై క్షేత్రస్థాయి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లు 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్, నిర్వహణ కు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు అవసరమైన చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని మంత్రి సూచించారు. పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారుమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానేళ్ళ ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో రైతులు ఎంతగానో ఇబ్బంది పడ్డారని అన్నారు. అయితే మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులు వండించిన పంటను కోతలు లేకుండా కొనుగోలు చేశామని అన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వ విధానాలకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా వరి సన్నాలకు బోనస్ ఇవ్వడం మరింత హర్షనీయమని అన్నారు. రైతులను ఆదుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని కొనియాడారు. అదేవిధంగా అధికారులు సైతం ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనిచేయడం సంతోషకరమని అన్నారు.అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ముఖ్య మంత్రి సభ నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి అంశాల పై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సభ సజావుగా సాగేనా?

పార్లమెంటులో నాలుగు రోజులు వాయిదా పర్వమే

న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఎలాంటి చర్చలూ లేకుండానే వాయిదాలతో ముగుస్తున్నాయి. అదానీ ముడుపుల వ్యవహారం, మణిపూర్‌లో హింస, రాజ్యాంగ పరిరక్షణ తదితర అంశాలపై చర్చకు కాంగ్రెస్ తదితర ప్రతిపక్షాల సభ్యులు డిమాండ్ చేస్తుంటే అందుకు మోడీ సర్కార్ సిద్ధపడటం లేదు. దీంతో ఉభయ సభల్లోనూ వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ నెల 25న పార్లమెంటు సమావేశాలు మొదలైనప్పటి నుంచీ నాలుగు రోజుల పాటు ఇదే తీరు కొనసాగింది. రాజ్యాంగంతో పాటు అదానీ లంచం, ముడుపుల వ్యవహారం, యూపీలోని సంభాల్ హింస, మణిపూర్ అల్లర్లపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. కేంద్రం మాత్రం అందుకు ససేమిరా అంటున్నది. దీంతో ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో ఇటు లోక్‌సభ స్పీకర్, అటు రాజ్యసభ చైర్మెన్‌లు సభలను వాయిదా వేస్తున్న పరిస్థితులు పార్లమెంటు సమావేశాల్లో కనబడ్డాయి. ఈ ప్రతిష్టంభనకు ముగింపు పలికి, సమావేశాలు సజావుగా సాగేందుకు కేంద్రం, ప్రతిపక్షాలు కలిసి చర్చించే అవకాశం ఉన్నదని విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా, రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ కోసం ప్రతిపక్షం పట్టుబడుతున్నది. ఒకవేళ దీనిపై ఇరు పక్షాలూ ఏకాభిప్రాయానికి వస్తే.. సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగే అవకాశాలున్నాయని తెలుస్తోంది. బ్యాంకింగ్ చట్టాలు, రైల్వే చట్టం వంటి బిల్లులు, వాటిపై చర్చ, ఆమోదం తొలుత జరగాలని ఒకపక్క కేంద్రం ప్రతిపాదిస్తున్నదనీ, అయితే వాటి కంటే ముందు రాజ్యాంగంపై చర్చ జరగాలని కాంగ్రెస్ కోరుకుంటున్నదని సంబంధిత విశ్లేషకులు చెబుతున్నారు. సభ సజావుగా జరగాలని కేంద్రం కోరుకుంటే.. తమ డిమాండ్‌కు ప్రభుత్వం ఆమోదిస్తుందని ప్రతిపక్షాలు అంటున్నాయని తెలిపాయి. ఇందులో భాగంగా, ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ కె.సి వేణుగోపాల్, లోక్‌సభలో చీఫ్ విప్ కొడికున్నిల్ సురేశ్‌లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ఆయన ఛాంబర్‌లో కలిసి, చర్చించినట్టు తెలిసింది. బిజెపి అధ్యక్షులు, రాజ్యసభ ఎంపి జెపి నడ్డా సైతం ఈ సమావేశంలో ఉన్నట్టు సమాచారం. రాజ్యసభ బిఎసి సమావేశంలో భాగంగా, రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ జరపాలన్న కాంగ్రెస్ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకోవటానికి నడ్డా సమ్మతి తెలిపినట్టు సమాచారం. ఉభయ సభల్లో ప్రతిపక్ష నాయకులైన రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు.. రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ నిర్వహించాలని స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ చైర్మెన్ జగ్‌దీప్ ధన్కర్‌కు లేఖ కూడా రాసిన సంగతి తెలిసిందే.

ఏపీ శాక్స్ ప్రపంచ ఎయిడ్స్ దినం అవగాహనా కార్యక్రమం



విజయవాడ : ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆదివారం విజయవాడలో అవగాహనా కార్యక్రమాల్ని ఏపీ శాక్స్ నిర్వహించారు. ఏపీ శాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. "టేక్ ది రైట్స్ పాత్" నినాదంతో పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఏపీ శాక్స్ పీడీ డా.సిరి మాట్లాడుతూ. రాష్ట్రంలో దాదాపు 3 లక్షల 25 వేల మందికి హెచ్ఐవీ ఉన్నట్లు అంచనా వేశారని తెలిపారు. 2 లక్షల 75 వేల మంది మాత్రమే చికిత్స తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 20 వేల మంది యువతకు హెచ్ఐవీ వైరస్ ఉందని, కొత్త కేసులు యువతలోనే ఎక్కువగా ఉంటున్నాయని అన్నారు. 50 కి.మీ. కన్నా తక్కువ దూరంలో అందుబాటులో లింక్ ఏఆర్‌టీ కేంద్రాలు ఉన్నాయన్నారు. 2030 నాటికి హెచ్ఐవీని పూర్తిగా నిర్మూలించాలన్నది లక్ష్యమని చెప్పారు.

ఎన్నికల నిర్వహణలో అనుమానాలపై 3న సమీక్ష

కాంగ్రెస్‌కు ఎన్నికల సంఘం ఆహ్వానం

న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించినంతవరకు పారదర్శకతను పాటించామని ఎన్నికల కమిషన్ శనివారం పునరుద్ఘాటించింది. ఈ విషయంలో కాంగ్రెస్ వ్యక్తం చేసిన చట్టబద్ధమైన ఆందోళనలన్నింటినీ సమీక్షించగలమని హామీ ఇచ్చింది. దీనికోసం డిసెంబరు 3న సమావేశానికి రావాల్సిందిగా ఆ పార్టీని ఆహ్వానించింది. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలకు సంబంధించి వెల్లడించిన డేటాలో తీవ్రమైన అసమానతలు వ్యక్తమయ్యాయని కాంగ్రెస్ శుక్రవారం పేర్కొంది. ఓటర్లను ఏకపక్షంగా తొలగించారని, తది ఓటర్ల జాబితాలో ప్రతి నియోజకవర్గంలో 10 వేల మందికి పైగా ఓటర్లను చేర్చారని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పైగా పోలింగ్ రోజు సాయంత్రం 5గంటల నుండి ఎన్నికల కమిషన్ తది పోలింగ్ శాతం ప్రకటించిన రాత్రి 11.30గంటల మధ్య కాలంలో అసాధారణంగా ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఈ మేరకు కమిషన్‌కు పార్టీ అత్యవసర మెమోరాండాన్ని అందచేసింది. ఈ అంశాలపై మరింత వివరంగా చర్చించేందుకు తక్షణమే ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేయాలని కోరింది.

ధన, అధికార దుర్వినియోగం : శరద్ పవార్

యావత్ ఎన్నికల యంత్రాంగాన్ని నియంత్రించడానికి అధికారాన్ని, ధనాన్ని దుర్వినియోగపరిచారని ఎన్‌సిపి చీఫ్ శరద్ పవార్ విమర్శించారు. ఇవిఎంల దుర్వినియోగంపై నిరసన వ్యక్తం చేస్తూ సీనియర్ సామాజిక కార్యకర్త డాక్టర్ బాబా అధవ్ మూడు రోజుల పాటు చేపట్టిన ఆందోళ నేపథ్యంలో పవార్ ఆయనను కలుసుకుని మాట్లాడారు. ఈ సందర్భంగా పవార్ మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ జరగనంత అక్రమాలు మహారాష్ట్ర పోలింగ్‌లో చోటుచేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవిఎంల్లో అవకతవకలు జరిగాయని ప్రతిపక్ష మహా వికాస్ అగాధి (ఎంవిఎ) విమర్శించిన సంగతి విదితమే.

గుజరాత్ స్థానిక కోర్టులలో 15.61 లక్షల పెండింగ్ కేసులు



గాంధీనగర్ : గుజరాత్‌లోని స్థానిక కోర్టులలో పెండింగ్ కేసులు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. మొత్తం 15.61 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని కేంద్రం రాజ్యసభలో వెల్లడించింది. కేంద్రం తెలిపిన సమాచారం ప్రకారం.. ఈ ఏడాది నవంబర్ 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, సబార్డినేట్ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు 15,61,196గా ఉన్నాయి. ఇందులో 3,50,166 సివిల్ కేసులు, 12,11,030 క్రిమినల్ కేసులు ఉన్నాయి. అలాగే, ఇదే ఏడాది సెప్టెంబర్ 30 నాటికి అదనంగా 50,128 కేసులు ఫ్యామిలీ కోర్టులలో పెండింగ్‌లో ఉన్నాయి. ఇదే ఏడాది జనవరి 1 నాటి వరకు చూసుకుంటే.. మొత్తం 15,89,468 పెండింగ్ కేసులు ఉంటే.. అందులో 3,72,162 సివిల్ కేసులు, 12,17,306 క్రిమినల్ కేసులు ఉన్నాయి. అయితే, 2023తో పోలిస్తే.. 2024లో పెండింగ్ కేసుల సంఖ్య తగ్గింది. రాజ్యసభలో మరొక ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ కోర్టులలో పెండింగ్ కేసులకు సంబంధించి న్యాయ మంత్రిత్వ శాఖ సమాధానాన్ని వెల్లడించింది. దీని ప్రకారం.. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నాటికి గుజరాత్‌లో 50 ఫ్యామిలీ కోర్టులు ఉన్నాయి. ఈ కోర్టులలో 2023లో 27,194గా ఉన్న కేసుల సంఖ్య ఈ ఏడాదిలో 44,037కు పెరగటం గమనార్హం. గతేడాది 30,084 కేసులు పరిష్కారం కాగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 50,128గా ఉన్నది. గుజరాత్‌లో గత నెల 21 నాటికి జిల్లా, సబార్డినేట్ కోర్టులలో 535 న్యాయాధికారుల పోస్టులు ఖాళీ ఉన్నాయి.

మనమూ ఆలోచించాలి!

మనకు జబ్బు చేస్తే డాక్టరు దగ్గరకెళ్తాం. మందులు వాడతాం. మొన్న కరోనా వైరస్ విజృంభించి దాడి చేస్తే ప్రపంచమంతా వణికిపోయి, ఎన్ని జాగ్రత్తలు తీసుకొందో.. ఆఖరుకు వ్యాక్సిను కనుగొని నివారించుకున్నాం. లెక్కలేనన్ని బాక్టీరియాలు, వైరస్‌లు నిత్యం మనపై దాడి చేయటం, వాటిని తరిమి ఆరోగ్యాన్ని రక్షించుకోవడం ఒక జీవన పోరాటం. ఇవన్నీ కూడా మనకు తెలిసి, కనపడుతూన్న శత్రు దాడులు. అందుకే అరికట్టే ఆయుధాలను సమకూర్చుకుంటాము. కానీ కనపడకుండా మన మనసుపై, శరీరంపై దాడి చేస్తూ భవిష్యత్తునంతా చిద్రం చేస్తున్న వైరస్సు మన ఆహ్వానం మేరకే వచ్చి తన ప్రతాపాన్ని చూపెడుతున్నది. అదే సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా). ఇది వైరస్ కన్నా ప్రమాదకరమైనదే. కొన్ని తరాలనే నిర్వీర్యులను చేస్తున్నది. నిస్సత్తువకూ, మానసిక దౌర్బల్యానికి గురిచేస్తున్నది. మిత్రునిలా దరిచేరి, శత్రువులా కబళిస్తున్నది. అది గమనించిన ఆస్ట్రేలియా సర్కారు, ప్రపంచంలోనే మొట్టమొదటిగా మేల్కొన్నది. వారి పార్లమెంటు ఒక మంచి నిర్ణయం తీసుకుంది. శారీరక, మానసిక ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని పదహారు ఏండ్లలోపు పిల్లలకు సామాజిక మాధ్యమాలను నిషేధిస్తూ ఒక బిల్లును ఆమోదించింది. ఇదొక సాహసోపేతమైన చర్యనే. పిల్లల వయసుకు సంబంధించి సోషల్ మీడియా వేదికలు హేతుబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం సూచించింది. ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, స్నాప్‌చాట్, రెడిట్ మొదలైన అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు ఈ నిషేధం వర్తిస్తుందనీ పేర్కొంది. అయితే ఈ నిషేధిత జాబితాలో యూట్యూబ్‌ను మినహాయించింది. వయసు నిబంధన కఠినంగా అమలుపరచాలనీ, సోషల్ మీడియాలో పిల్లలు ఖాతాలు ఆరంభించకుండా నిరోధించకపోతే, సంబంధిత వేదికలకు 280 కోట్లు జరిమానాగా విధించుతారని చట్టం పేర్కొంది. ఆ దేశ ప్రధాని ఆంటోనీ అల్బనీసే మాట్లాడుతూ, విపరీతంగా సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్న కారణంగా పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యం చాలా ప్రభావితమవుతోందని, అందువల్లనే ఈ నిషేధ చట్టం తెచ్చామని తెలపడం, మనమంతా కూడా ఆలోచించాల్సిన విషయం. చేతిలోకి సెల్‌ఫోన్లు వచ్చాక వివిధ సోషల్ మీడియా వేదికలు అనేకానేక చర్చలకు, అవాస్తవ, అశాస్త్రీయ, భ్రమాత్మక విషయాలకు వేదికగా మారిపోయాయి. ముఖ్యంగా యువత, పిల్లలు వాటికి అలవాటుపడిపోయి, ఇంకే విషయాలనూ, చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, పనులను, సమస్యలనూ పట్టించుకోకుండా పోయింది. మొత్తం 24 గంటల్లో అనేక గంటలు ముఖాన్ని కదలకుండా స్క్రీన్‌పై పెట్టడం, వేళ్లతో చాటింగ్‌లూ చేయటంలోనే మునిగిపోవటంవల్ల, శారీరకమైన రుగ్మతలు తలెత్తుతున్నాయి. అనవసరమైన, ఎందుకూ పనికిరాని చెత్తంతా మెదళ్ళపై చేరుతున్నది. ఇప్పటికే పిల్లలు ఘోరమైన గేమ్స్ వీడియోలు చూడటంవల్ల, వారి మానసిక పరిస్థితి హింసాత్మకంగా స్పందనా రహితంగా మారుతోందని మానసిక వైద్యులు వెల్లడిస్తున్నారు. చూపు మందగిస్తోంది. శారీరక కదలికలు, ఆటలు కరువై ఎదుగుదల కూడా ఆగిపోతున్నది. అంతేకాక సోషల్ మీడియాలో వచ్చే విషయాలు, సమాచారమే వాస్తవమైనదని భావించి అనేక అపోహలకు గురవుతున్నారు. ఇది భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇక చూడటం అలవాటయిన తర్వాత చూడకుండా ఉండలేనితనం పెరిగింది. అందుకనే పిల్లలు సెల్‌ఫోన్ల కోసం, యాప్‌ల కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. మానసిక రోగులుగా మారిపోతున్నారు. ఒంటరులవుతున్నారు. దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడుతున్నారు. పిల్లలను చైతన్యరహితులుగా, నిస్తేజులుగా తయారు చేయటమే కాకుండా, మానసిక అనారోగ్యానికి గురిచేస్తున్న, శారీరక ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తున్న ఈ సోషల్ మీడియాను 16 ఏండ్లలోపు పిల్లలకు దూరంగా ఉంచడం చాలా అవసరమైన చర్య. ఇది చాలా చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ భవిష్యత్ తరాలకు, వారి క్షేమానికి సంబంధించినది. ఆస్ట్రేలియా దేశం చేసినట్టుగానే మన దేశమూ చేయాలి. తల్లిదండ్రులు ఈ విషయమై ఆలోచించి ప్రభుత్వాల ముందుకు నిషేధ డిమండును తీసుకురావాల్సి ఉంది. ప్రభుత్వాలూ భావితరాల బాగుకోసం బాధ్యతగా ఆలోచన చేయాలి.

మైనార్టీల భద్రత గాలిలో దీపం

మతపరమైన హింసకు బంగ్లాదేశ్ ఆలవాలంగా మారుతోంది. షేక్ హసీనా గత ఆగస్టులో ప్రధాని పదవిని వదిలి, ఇండియాలో తలదాచుకున్నప్పటినుంచీ బంగ్లాదేశ్ లోని మతఛాందసవాదులు హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం పరిపాటిగా మారింది. ఒక అంచనా ప్రకారం గత ఐదు నెలల్లో హిందువులపై 200కి పైగా దాడులు జరిగాయి. తొమ్మిదిమంది చనిపోగా, వందల సంఖ్యలో హిందువులు గాయపడ్డారు. భారీయెత్తున హిందువుల ఆస్తులు విధ్వంసానికి గురయ్యాయి. బంగ్లాదేశ్ లో శాంతిభద్రతల పరిస్థితి అదుపు తప్పిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి? నోబెల్ శాంతి బహుమతి విజేత మహమ్మద్ యూనుస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినా, ఈ దాడులు పెరిగాయే తప్ప తగ్గిన దాఖలాలు కనిపించడం లేదు. తాజాగా ఇస్కాన్ మాజీ అధికార ప్రతినిధి, బంగ్లాదేశ్ సనాతన్ జాగరణ్ మంచ్ నేత అయిన చందన్ కుమార్ దాస్ అలియాస్ చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి అరెస్టుతో ఉద్రిక్తతలు మరింత పెచ్చరిల్లాయి. పదిహేడు కోట్ల బంగ్లా జనాభాలో హిందువుల సంఖ్య కోటిన్నరకు మించదు. ఇతర మైనారిటీ వర్గాల సంఖ్య మరింత అల్పం. హిందువులలో అధికశాతం ఓటర్లు షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ పార్టీకి మద్దతు ఇస్తారనే దుగ్ధతో, అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు హసీనా ప్రభుత్వంపై పెల్లుబుకిన ప్రజాగ్రహం, ఇప్పుడు హిందువులపైకి మళ్ళింది. వారిపై మతఛాందసవాదులు దాడులకు పాల్పడుతూ, ఆస్తులను విధ్వంసం చేస్తూ వికృతానందం పొందుతున్నారు. చిట్టగాంగ్ లో ఇటీవల జరిగిన ఓ భారీ బహిరంగ సభలో జాతీయ పతాకానికంటే ఎత్తులో కాషాయ జెండాను ఆవిష్కరించి, తమ దేశ పతాకాన్ని అగౌరవపరిచారంటూ వచ్చిన ఓ ఫిర్యాదును ఆధారంగా చేసుకుని అక్కడి పోలీసులు కృష్ణదాస్‌ను అరెస్టు చేసి, జైలుకు పంపారు. అంతటితో ఆగకుండా కృష్ణదాస్ తోపాటు మరో 18మంది బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారు. చిట్టగాంగ్ లోని పుండరీక ధామ్ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న కృష్ణదాస్ హిందువుల రక్షణకోసం పోరాటం సాగించడంలో ముందు వరసలో ఉంటున్నారు. హిందువుల పరిరక్షణకోసం ఆయన ఎనిమిది డిమాండ్లు చేసి, వాటి సాధనకోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. హిందువులపై జరుగుతున్న దాడులపై విచారణకు ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం, బాధితులకు పరిహారం చెల్లించడం, ధ్వంసమైన ఆస్తులకు పరిహారం చెల్లించడం వంటివి ఆయన డిమాండ్లలో ప్రధానమైనవి. ఇటీవల జరిగిన అల్లర్ల నేపథ్యంలో యూనుస్ మైనారిటీ వర్గాల ప్రతినిధులతో చర్చలు జరిపినా, జాగరణ మంచ్ డిమాండ్లపై మాత్రం పెదవి విప్పలేదు. మైనారిటీలపై దాడులు జరిగితే తాను పదవినుంచి వైదొలగుతానని మొదట్లో ప్రకటించిన యూనుస్ ఇప్పుడు స్వరం మార్చారు. తమ దేశంలో జరుగుతున్నవి మతపరమైన దాడులు కావంటూ దౌర్జన్యకారులకు వత్తాసు పలకడంతో విస్తుపోవడం ప్రజాస్వామికవాదుల వంతయింది. మరోవైపు కృష్ణదాస్ చేస్తున్న పోరాటం మత ఛాందసవాదులకు కంటగింపుగా మారింది. ఆయన అరెస్టుతో శాంతించని దౌర్జన్యకారులు హిందూ దేవాలయాలపై మూకుమ్మడి దాడులు జరిపి విధ్వంసం సృష్టిస్తున్నారు. కృష్ణదాస్ అరెస్టు అనంతరం, తమ దేశంలో ఇస్కాన్ కార్యకలాపాలను నిషేధించాలంటూ దాఖలైన ఓ పిటిషన్ ను ఢాకా హైకోర్టు కొట్టివేయడం బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్య వ్యవస్థ కొన ఊపిరితోనైనా బతికి ఉందనడానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. బంగ్లాదేశ్ కు చెందిన ఓ జాతీయ పత్రిక నిర్వహించిన తాజా సర్వేలో దేశంలోని 49 జిల్లాల్లో హిందువులపై దాడులు జరిగినట్లు వెల్లడి కావడం అక్కడ ప్రజాస్వామ్య పతనావస్థను కళ్లకు కడుతోంది. అంతేకాదు, ఆ దేశంలో మతపరమైన హింస క్రమేపీ పెరుగుతోందని రెండేళ్ల క్రితమే ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆందోళన వ్యక్తం చేసింది. అయినా కనువిప్పు కలగని యూనుస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తాజాగా జరుగుతున్న దాడులపట్ల కూడా ఉదాసీన వైఖరి కనబరచడమే ఆశ్చర్యకరం. ఈ నేపథ్యంలో బంగ్లాను కట్టడి చేసేందుకు భారత్ రంగంలోకి దిగవలసిన ఆవశ్యకత కనబడుతోంది. మైనారిటీల భద్రతకు చర్యలు తీసుకోవాలంటూ భారత్ పదేపదే చేస్తున్న విజ్ఞప్తులను బంగ్లాదేశ్ పెడచెవిన పెట్టడమే కాదు, పరిస్థితిని భారత్ తప్పుదోవ పట్టిస్తోందంటూ నిరసించడం యూనుస్ ప్రభుత్వం తెంపరితనానికి నిదర్శనం. విజ్ఞప్తులు, విన్నపాలతో యూనుస్ ప్రభుత్వం దారికి వస్తుందన్న ఆశలు సన్నగిల్లుతున్న నేపథ్యంలో భారత్ ఆంక్షల కొరడా విధించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది.

సరోగసీ విషవలయం

సరోగసీ ఒక వ్యాపారంగా విస్తరిస్తోందన్నది బహిరంగ రహస్యమే. ఆధునిక జీవనశైలిలో అనేక మార్పులు రావడం, ఒత్తిళ్లు పెరగడంతో ఆ ప్రభావం యువతను అనేక విధాలుగా వేధిస్తోంది. సంపాదనలో భార్యాభర్తలు ఇద్దరూ నిమగ్నం కావడంతో అప్పుడే సంతానం అక్కరలేదని సరిపెట్టుకొంటున్నారు. కొన్నేళ్ల తరువాత సంతానం పొందాలనుకొనే ఆకాంక్ష కలిగినా సంతాన సాఫల్యం కలగని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దాంతో సంతాన రహితులైన స్వదేశీయులే కాదు విదేశాల్లో ఉన్న ప్రవాస భారతీయులు కూడా కొన్ని లక్షల రూపాయల పెట్టుబడితో ప్రత్యామ్నాయంగా అద్దె గర్భాలను కుదుర్చుకుని సంతానం పొందడానికి తాపత్రయపడడం పరిపాటి అయింది. అయితే ఇది ఫక్కా వాణిజ్యంగా రూపాంతరం చెందుతోంది. ఎన్ని నిబంధనలున్నా దీనిని నియంత్రించడం కష్టసాధ్యమవుతోంది. ఈ చాటుమాటు వ్యవహారాలు, విషాద సంఘటనలు దేశంలో అక్కడక్కడ జరుగుతున్నా అంతగా బయటపడడం లేదు. రెండు రోజుల క్రితం తెలంగాణలోని రాయదుర్గంలో సరోగసీ గర్భధారిణి నిర్బంధానికి గురై, లైంగిక వేధింపులు భరించలేక తొమ్మిదో అంతస్థు నుంచి దూకి బలవన్మరణానికి బలైపోవడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. సరోగసీ తెలంగాణలో చాపకింద నీరులా సాగుతోందనడానికి ఈ విషాద సంఘటన సాక్షమవుతోంది. సరోగసీలో నిబంధనల ప్రకారం సమీప బంధువుల నుంచి మాత్రమే అద్దెగర్భం ప్రక్రియలో సంతానాన్ని పొందవలసి ఉంటుంది. కానీ నిబంధనలు ఏవీ పాటించకుండా నిరుపేద మహిళలకు కొంత నగదు ముట్టజెప్పి పిల్లలను ప్రసవింప చేసుకోగలుగుతున్నారు. కొన్ని సాఫల్య కేంద్రాలు, ప్రైవేట్ ఆస్పత్రులు ఈ అద్దెగర్భాల ప్రక్రియను భారీ వాణిజ్య రాకెట్‌గా సాగిస్తున్నాయి. సరోగసీ ద్వారా సంతానం పొందాలనుకుంటే కొన్ని నిబంధనలు చట్టంలో రూపొందించారు. దంపతులకు పెళ్లయి ఐదేళ్లు నిండాలి. వీరికి గతంలో పిల్లలు కానీ, దత్తత తీసుకున్న సంతానం కానీ ఉండకూడదు. భర్తకు 26 55, భార్యకు 25 50 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. దంపతుల్లో ఒకరికి సంతాన వైఫల్యం సమస్య ఉన్నట్టు జిల్లా మెడికల్ బోర్డు ధ్రువపత్రం అవసరం. జన్మించిన బిడ్డ సంరక్షణ హక్కులకు మేజిస్ట్రేట్ అనుమతి తీసుకోవాలి. గర్భాన్ని అద్దెకిచ్చే మహిళ వివాహితురాలై ఉండడమే కాదు, ఒక బిడ్డకు జన్మనిచ్చి ఉండాలి. ఒకసారి మాత్రమే అద్దెగర్భం పొందే అవకాశం ఉంటుంది. అదీ సమీప బంధువులకు మాత్రమే ఇవ్వాలి. ప్రసవానంతరం ఆ మహిళకు 16 నెలల బీమా సౌకర్యం కల్పించాలి. ఇన్ని నిబంధనలు ఉన్నా ఇవేవీ పట్టించుకోకుండా దళారీ వ్యవస్థ ద్వారా అద్దె గర్భాలను కుదుర్చుకుంటున్నారు. ఒకప్పుడు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలుగా సాగిన సరోగసీ వ్యవహారం రానురాను తెలంగాణ గ్రామీణ ప్రాంతాలకు కూడా ప్రాకింది. ఐదేళ్ల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో సరోగసీ దందా వెలుగు చూసింది. పేద గిరిజన మహిళలకు లక్షల రూపాయలు ఆశ చూపి వారిని పావులుగా వాడుకున్నారు. భువనగిరిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సరోగసీ కోసం సుమారు 100 మంది మహిళలను గుట్టుగా ఉంచగా, ఓ మహిళ బయటపడడంతో ఆ వ్యవహారమంతా వెలుగులోకి వచ్చింది. చిన్న వయసులో వివాహాలు జరిగి పిల్లలు పుట్టిన యువతులను సరోగసీకి ఎంపిక చేసుకుంటున్నారు. వారికి తొలుత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆ తర్వాత సరోగసీకి బలవంతంగా ఒప్పిస్తున్నారు. అయితే ఇది వికటించి కొందరు మహిళలు అనారోగ్యానికి గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. బలవంతంగా వివాహితలను ఈ రొంపిలోకి లాగినట్టు కొన్ని కేసులు కూడా పోలీస్ స్టేషన్లలో నమోదయ్యాయి. థాయ్‌లాండ్, నేపాల్, మెక్సికో, కంబోడియాలతోపాటు భారత దేశం కూడా సరోగసీని నిషేధించిన తరువాత ఉక్రెయిన్, జార్జియా, లావోస్, మలేసియా, అర్జెంటీనా, కొలంబియా, నైజీరియా, కెన్యా, దక్షిణాఫ్రికా వంటి దేశాలకు సరోగసీ మార్కెట్ విస్తరించింది. భారత దేశంలో 2010లో సరోగసీ నియంత్రణ ముసాయిదా బిల్లు తయారైంది. 2019 లో సరోగసీ నిషేధ చట్టాన్ని లోక్‌సభ ఆమోదించింది. 2021లో సరోగసీ (నియంత్రణ) చట్టం ఆమోదం పొందింది. అంతవరకు భారతదేశం ప్రముఖ సరోగసీ గమ్యస్థానంగా ఉండేది. అనైతిక విధానాలు సాగేవి. అద్దె తల్లుల ఒప్పందాలు తక్కువ ఖర్చుతో సులువుగా జరిగేవి. విదేశాల్లో ఉండే సంతాన యోగం లేని వారు భారత దేశానికి వచ్చి అద్దె తల్లుల ద్వారా సంతానాన్ని సులువుగా పొందగలిగే వారు. 2009లో గుజరాత్‌లో 45 మంది సరోగసీ తల్లులను అధ్యయనం చేయగా, సంతానం పొందాలనుకున్న తల్లిదండ్రుల్లో 41% మంది విదేశాల నుంచి వచ్చారని తేలింది. అద్దె తల్లులు కావాలనుకునే మహిళలు తాము తీసుకునే రిస్కుకు తగినట్టు పారితోషికం చెల్లించాలన్న డిమాండ్ ఆయా కుటుంబాల నుంచి ఎక్కువగా తెరపైకి వచ్చింది. ఈ విషయంలో స్వదేశీయులు కన్నా విదేశాల నుంచి వచ్చిన తల్లిదండ్రులే ఎక్కువగా చెల్లిస్తున్నారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం పరోపకార సరోగసీని మాత్రమే నిబంధనల ప్రకారం అనుమతిస్తుంది. ఇందులో వాణిజ్యపరంగా ఆర్థిక లావాదేవీలు వంటివి ఉండకూడదు. ఇది చట్టబద్ధంగా వివాహం చేసుకున్న సంతానం లేని దంపతులకు మాత్రమే పరిమితం చేయబడింది. కానీ ఇప్పుడు కేవలం ధనార్జనే ధ్యేయంగా అమాయకులైన యువతులను పావులుగా దళారులు వాడుకుంటున్నారు. అందుకనే ఈ సరోగసీ రాకెట్‌లో ఇరుక్కున్న మహిళలకు స్వేచ్ఛలేక, ఆరోగ్య భద్రత లేక వారి భవిష్యత్ విషాద గాథలుగా మిగిలిపోతున్నాయి.

ఇటలీలో కార్మికవర్గం కన్నెర్ర

మెలోనియా బడ్జెట్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాపిత సమ్మె

రోమ్: ఇటలీలో కార్మిక వర్గం అపూర్వమైన సమ్మె చేసింది. పచ్చి మితవాది మెలోనియా ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా ఇటలీలోని కార్మిక సంఘాలన్నీ కలసి శుక్రవారం 8 గంటల సార్వత్రిక సమ్మె చేశాయి. వేలాది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె వల్ల దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు స్తంభించిపోయాయి. స్కూల్స్, ఆస్పత్రులు, స్థానిక రవాణాకు తీవ్ర అంతరాయమేర్పడింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుండడం, తక్కువ వేతనాలు, ప్రజా సేవలను నిర్వీర్యం చేయడం వంటి చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. దేశంలో వేతనాలు తక్కువగా ఉండడం వల్ల చాలా మంది ఇతర దేశాలకు వెళ్లిపోతున్నారని, దీని వల్ల హెల్త్ కేర్ సెక్టార్‌లో నర్సుల కొరత తీవ్రంగా ఉందని రోమ్‌కు చెందిన కార్యకర్త అన్సా సల్సా చెప్పారు. సిబ్బంది తక్కువగా ఉన్నారని ఒకరికి రోజుకు రెండు మూడు షిఫ్టులు వేస్తున్నారని అన్నారు.

ఏడాది పరిపాలన పై సంతృప్తిగా ఉన్నా : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, : లక్షలాది మంది రైతులు రైతు పండుగలో పాల్గొన్న రైతులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 02, 2014 తెలంగాన వచ్చింది. అప్పులతో కేసీఆర్ మాకు తెలంగాణను అప్పగించారు. తెలంగాణ రూ.16వేల కోట్ల మిగులు బడ్జెట్ లో ఉంటే.. కేసీఆర్ దానిని పదేళ్లలో 7లక్షల కోట్లు అప్పులు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ రకంగా క్షీణించిందో ప్రజలు గమనించాలన్నారు. ఏడాది పరిపాలన పై సంతృప్తిగా ఉన్నానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నుంచి వైఎస్సార్ వరకు ఉచిత కరెంట్ ఇవ్వాలని చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. ఉచిత విద్యుత్, సబ్సిడీలలో ఎరువులు ఇలా చెప్పుకుంటూ వెళ్లితే రైతులు, రైతు కూలీలను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన గొప్ప మార్పు అని చెప్పారు. 2023 వర్షాకాలంలో రైతుబంధు ఎగ్గొట్టడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం 7,625 కోట్ల రైతుబంధు మొదటివిడుతగా.. రైతు రుణమాఫీ ని 25 రోజుల్లోనే చేశామని తెలిపారు. నాడు ప్రజలకు వాస్తవాలు ఎవ్వరూ చెప్పలేదు.. వివరించలేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

పవన్ మాటల్లో తప్పేముంది.. మంత్రి నాదెండ్ల కీలక వ్యాఖ్యలు

అమరావతి,:కాకినాడ పోర్టు పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్న మాటల్లో తప్పేముందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. గత ప్రభుత్వం పై విమర్శలు చేసారు. ఈ సందర్భంగా ఎందుకు కాకినాడ పోర్టు పై దృష్టి సాధించడం అనేది అందరూ తెలుసుకోవాలని.. గత ఐదేళ్లలో ఎవరిని పోర్టు లోపలికి అనుమతించలేదని తెలిపారు లోపల ఎలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి ఎటువంటి బోట్లు వస్తున్నాయి అధికారులు ఎవరెవరున్నారని తెలుసుకోవడానికి కనీసం మీడియా వారిని కూడా అనుమతించలేదని చెప్పారు. కాకినాడ పోర్టు నుంచి గత మూడేళ్లలో దుర్మార్గంగా 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి అయ్యాయభుత్వం ప్రతి కుటుంబానికి ని స్పష్టం చేశారు. కరోనా సమయంలో కేంద్ర ప్రఉచితంగా బియ్యం సరఫరా చేయమని ఆదేశాలు ఇస్తే.. దాదాపు 6300 కోట్ల రూపాయల బియ్యం లెక్కలు చూపించి ఇక్కడ నుంచి తరలించేశారని.. ప్రభుత్వానికి ప్రతి కిలోకి 43.40 ఖర్చయ్య బియ్యాన్ని వీళు క్షేత్రస్థాయిలో పది రూపాయలకే తీసుకొని వెళ్ళిపోవడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ మాటల్లో తప్పేముందని దేశభద్రతను కూడా గత ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. రేపు అక్కడి నుంచి గంజాయి స్మగ్లింగ్ జరగదని రూల్ ఉందా అని ప్రశ్నించారు.

డిసెంబర్ 31 వేడుకలపై ఆంక్షలు.. హైదరాబాద్ పోలీసులు కీలక ఆదేశాలు !



హైదరాబాద్, : డిసెంబర్ 31 వేడుకలపై ఆంక్షలు విధించారు పోలీసులు. ఈ మేరకు హైదరాబాద్ పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. దీనిపై డిసిపి మాదాపూర్ వినిత్ కుమార్ మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగం పై ఫోకస్ పెట్టమమని.. డిసెంబర్ 15 వరకు న్యూ ఇయర్ వేడుకలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. డిసెంబర్ 15 తరువాత న్యూ ఇయర్ వేడుకల కోసం దరఖాస్తు చేసుకుంటే అనుమతి ఇవ్వమబోమని ప్రకటించారు. ఎవరైనా వేడుకల్లో డ్రగ్స్ వినియోగిస్తున్నారని సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వండి అన్నారు. అనుమతి లేకుండా ఈవెంట్స్ నిర్వ హిస్తే.. చర్యలు తప్పవు అంటూ హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రనికులను టార్గెట్ చేసి చోరీల పాల్పడుతున్న ముఠా ఐదుగురుని అరెస్ట్ చేసామని..మల్లెపల్లి మాంగారు బస్తికి చెందిన దొంగల ముఠా సభ్యులను పట్టుకున్నామని తెలిపారు. గతంలో 30 చోరీ కేసుల్లో వీళ్ళు నిందితులుగా ఉన్నారు బాధితుల నుండి ఫిర్యా దు మేరకు, కేస్ దర్యాప్తు చేస్తున్నామని ప్రకటించారు.

రైతు బంధు ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్లాన్

హైదరాబాద్, : తెలంగాణ రైతులకు రైతుబంధు ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తుందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. పరిశ్రమల కోసం లగచర్లలో ఎప్పుడో భూములను గుర్తించామని తెలిపారు. ఇప్పుడు కొత్తగా భూములు తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలమూరు పచ్చగానే ఉందని.. ఇప్పుడు వలసలు లేవని పేర్కొన్నారు. ప్రజలు మళ్లీ వసల వెళ్లే పరిస్థితిని తీసుకురావద్దని తెలిపారు. రూ.7,500 కోట్ల రైతు బంధు ఇవ్వలేక చేతులెత్తేశారు. వారికి రూ.30వేల కోట్ల బోనస్ ఎలా ఇస్తారు..? రైతు బంధు ఎగవేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఎంత మందికి బోనస్ ఇచ్చారు..? కేసీఆర్ హయాంలో ఎన్ కౌంటర్లు అనేవే లేవు. వాటిని మళ్లీ ఎందుకు పునరుద్ధరించారు అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.

పశ్చిమాసియాకు 'శాంతి' ఊపిరి

ఏడాదికి పైగా యుద్ధంతో ఛిన్నాభిన్నమవుతున్న పశ్చిమాసియాలో మళ్లీ శాంతి, స్థిరత్వం నెలకొంటాయన్న ఆశ కలుగుతోంది. ఇజ్రాయెల్ హెజ్‌బొల్లాల మధ్య కాల్పుల విరమణకు తాత్కాలిక ఒప్పందం కుదరడం చెప్పుకోదగిన పరిణామం. ఈ ఒప్పందం బుధవారం తెల్లవారు జాము నుంచి అమలు లోకి వచ్చింది. దీంతో పశ్చిమాసియా కాస్త ఊపిరి పీల్చుకుంటోంది. ఇజ్రాయెల్ దాడులు నిలిచిపోవడంతో లెబనాన్ రాజధాని బీరుట్‌లో సంబరాలు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ జరిపిన దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. తమ ఇళ్లూ వాకిలి విడిచిపెట్టి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లారు. వారంతా తిరిగి తమ నివాసాలకు చేరుకోడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే దక్షిణ లెబనాన్‌లో ప్రవేశించడానికి ఇంకా అనుకూల పరిస్థితులు ఏర్పడలేదు. దక్షిణ లెబనాన్‌లో అనేక ప్రాంతాలను ఖాళీ చేయాలని గతంలో ఇజ్రాయెల్ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు ఇంకా అమలులో ఉన్నాయని ఇజ్రాయెల్ అరబిక్ మిలిటరీ చెబుతోంది. కానీ ఈ హెచ్చరికలను నిర్వాసితులు పట్టించుకోవడం లేదు. టైర్, పరిసర గ్రామాలకు అనేక మంది తిరిగి రావడం ప్రారంభమైంది. ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా మధ్య గత ఏడాది అక్టోబర్ నుంచి సాగుతున్న పోరాటంతో ప్రాణ నష్టమే కాదు, ఆస్తుల నష్టం కూడా అపారంగా సంభవించింది. ఈ పోరులో 4 వేలకు పైగా మృతి చెందగా, వీరిలో 3823 మంది లెబనాన్ వాసులే ఉన్నారు. అదీ కూడా సామాన్య పౌరులే ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్‌లో 47 మంది సాధారణ పౌరులు మృతి చెందగా, 80 మందికి పైగా ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందారు. హెజ్‌బొల్లా మిలిటెంట్లనే లక్షంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు ముమ్మరం చేసినప్పటికీ, లెబనాన్‌లో ఆస్తి నష్టం 850 కోట్ల డాలర్ల వరకు సంభవించింది. దాదాపు లక్ష ఇళ్లు ధ్వంసమయ్యాయి. అటు ఇజ్రాయెల్‌లోనూ దాదాపు 5683 ఎకరాల మేర పంటలు, చెట్లు అగ్నికి బూడిదయ్యాయి. లెబనాన్‌లో 12 లక్షల మంది, ఇజ్రాయెల్‌లో 46,500 మంది తమ ప్రాణాలు కాపాడుకోడానికి ఇళ్లను వదిలి వెళ్లి సురక్షిత ప్రాంతా ల్లో తలదాచుకోవలసి వచ్చింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ బలగాలు సుమారు 14 వేల దాడులు చేయగా, ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా 2 వేలకు పైగా దాడులు చేసింది. అయితే గాజాపై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగేటట్టు లేదు. ఇప్పటి వరకు గాజాలో ఇజ్రాయెల్ దాడుల వల్ల 44 వేల మంది ప్రాణాలు కోల్పోగా, మరో 1.04 లక్షల మంది క్షతగాత్రులయ్యారు. మృతుల్లో 70% మంది మహిళలు, చిన్నారులు ఉన్నారు. ఇజ్రాయెల్ హమాస్ మధ్య యుద్ధం గాజాలో మారణకాండకు కారణమైంది. అమానవీయ చర్యలతో పాటు, ఆకలిచావులు వంటి యుద్ధ నేరాలకు ఇజ్రాయెల్ పాల్పడినట్టు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) గుర్తించింది. అందుకనే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్ గల్లాంట్‌పై అరెస్ట్ వారంట్ జారీ చేసింది. ఈ అరెస్ట్ వారంట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఇజ్రాయెల్ ఐసిసిని ఆశ్రయించింది. న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. అయినా నెతన్యాహులో పశ్చాత్తాపం అన్నది కనిపించడం లేదు. పైగా ఐసిసినే బెదిరించేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. తమ అభ్యర్థనను కోర్టు తిరస్కరిస్తే ఐసిసి తమకు వ్యతిరేకంగా ఎంత పక్షపాతంతో వ్యవహరిస్తుందో అమెరికాతో సహా తమ మిత్రదేశాకు తెలుస్తోందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇదిలా ఉండగా, లెబనాన్, ఇజ్రాయెల్ సరిహద్దుల్లో ఇజ్రాయెల్ సేనలు, హెజ్‌బొల్లా మూకల మధ్య పరస్పర దాడులు ఇక జరగకుండా తాజాగా తాత్కాలిక సంధి కుదిర్చామని, ఇది శాశ్వత విరమణకు నాంది పలుకుతుందన్న ఆశాభావాన్ని అమెరికా వెలిబుచ్చింది. యుద్ధాలతో ఎవరికీ భద్రత ఉండబోదని అమెరికా నీతి సూత్రాలు వల్లించడం రొయ్యల మొలతాడు కట్టుకున్న పిల్లి మంత్రాలు వల్లించినట్టు అవుతుంది. గత ఏడాది కాలంలో ఇజ్రాయెల్ పోరుకు ఇంధనంగా దాదాపు 1800 కోట్ల డాలర్లను అమెరికా సమకూర్చడం దేనికోసమో అమెరికాయే సమాధానం చెప్పాల్సి ఉంది.అంతేకాదు గాజాపై దాడులు ముమ్మరం అయ్యాక బైడెన్ యంత్రాంగం యుద్ధ విరమణకు రాజీప్రయత్నాలు చేయలేదు సరికదా ఒక ఆయుధ వ్యాపారి పాత్ర వహించింది. దాదాపు వంద ఆయుధ ఒప్పందాలను కుదుర్చుకున్నట్టు వెల్లడైంది. మరోవైపు రష్యా ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తున్నా నివారించడానికి అమెరికా ఎలాంటి చొరవ తీసుకోవడం లేదు. పైగా ఉక్రెయిన్‌కు అండగా నిలిచి యుద్ధాన్ని రావణకాష్ఠంలా మారుస్తోంది. మరికొన్నిరోజుల్లో అధికార పీఠం నుంచి వైదొలగుతున్న సమయంలో బైడెన్ ప్రభుత్వం కీవ్‌కు మరింత ఆయుధ సాయం అందించడానికి సిద్ధమవుతోంది. ట్రంప్ అధికారం చేపట్టక ముందే ఉక్రెయిన్‌ను బలోపేతం చేయాలన్న నిశ్చయంతో బైడెన్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ట్రంప్ అధికారం చేపడితే ఉక్రెయిన్‌కు ఎలాంటి సాయం అందకపోవచ్చని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల భయాన్ని వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దాదాపు 725 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందించడానికి అమెరికా ప్రస్తుత ప్రభుత్వం సిద్ధమైంది. ఈ ప్యాకేజీలో ల్యాండ్‌మైన్స్, డ్రోన్లు, స్ట్రింగర్ క్షిపణులతోపాటు హైమొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్స్‌ను అందించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే అమెరికా తన ఆయుధ నిల్వల కేంద్రంలో ఆయుధాలను, మందుపాతరలను ఉక్రెయిన్‌కు భారీగానే అందించింది. ఈ విధమైన పక్షపాత వైఖరితో యుద్ధాలను ఎగదోయడం కన్నా పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు ప్రయత్నించే బాధ్యత అమెరికాదే.

ప్రత్యేక హోదా!

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో రాత పూర్వక హామీ లేనందున దీనిపై వ్యాజ్యంగా తీసుకోలేమని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం ధర్మం కాదు. ప్రత్యేక హోదా అంశం రెండు ప్రభుత్వాల పరిధిలోని విషయమని, ప్రభుత్వాలు ఏం చేయాలో కోర్టులు చెప్పలేవని పేర్కొనడం నిరాశ కలిగించింది. పార్లమెంట్‌లో ఇచ్చిన హామీకి అనుగుణంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలంటూ ప్రజాశాంతి పార్టీ అధినేత కెఎ పాల్ దాఖలు చేసిన పిల్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ప్రత్యేకహోదాపై మౌఖికంగానే కేంద్రం హామీ ఇచ్చిందని, రాతపూర్వకంగా లేనప్పుడు కోర్టులు ఎలా జోక్యం చేసుకుంటాయని కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ప్రశ్నించడం తెంపరితనమే. అంతేగాక ఈ రాష్ట్ర ప్రజలను, వారి ఆకాంక్షలనూ తృణీకరించడమే ఔతుంది. పార్లమెంటులో ప్రధాని చేసిన ప్రకటనకు విలువ లేదని వాదించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కూడా. వామపక్ష ఎంపిలతోపాటు బిజెపి సభ్యులు కూడా ప్రత్యేక హోదా కోసం ఆనాడు డిమాండ్ చేశారు. నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రత్యేక హోదాపై పార్లమెంటులో ప్రకటన కూడా చేశారు. అప్పుడు రాత పూర్వక హామీ ఇవ్వలేదని, దానికి విలువ లేదని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పడం ముమ్మాటికీ విద్రోహమే! కమలనాథులకు ఇది వెన్నతో పెట్టిన విద్యని మరోమారు విదితమయింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలన్న డిమాండ్ అత్యంత న్యాయసమ్మతమైనది, ధర్మబద్ధమైనది. కేంద్ర ప్రభుత్వ విద్రోహంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. కార్యాచరణకు పూనుకోవాలి. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ బిజెపితో అధికారం పంచుకుంటున్నారు కనుక టిడిపి, జనసేన నాయకులు కిమ్మనకుండా ఉండరాదు. ఒకప్పుడు ధర్మపోరాట దీక్షలని ఊరూరా తిరిగి యువతను, విద్యార్థులనూ సమీకరించిన ఈనాటి ముఖ్యమంత్రి ఒకసారి వాటిని గుర్తుకు తెచ్చుకోవడం అవసరం. ఆనాడు పాచిపోయిన లడ్డూలంటూ ఎద్దేవా చేసిన నేటి ఉప ముఖ్యమంత్రి తన వైఖరిని తెలుగు ప్రజలకు వెల్లడించాలి. తెలుగు ప్రజల ఆత్మగౌరవం పేరిట తెలుగుదేశం పార్టీని స్థాపించి కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలను ఎదిరించిన ఎన్‌టి రామారావు వారసులమని చెబుతున్న ఆ పార్టీ నేతలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. రాష్ట్రాల హక్కుల కోసం ప్రతిపక్ష పాలిత ముఖ్యమంత్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, రాజ్యాంగంలోని ఫెడరలిజాన్ని కాపాడడానికి అవిరళ కృషి చేసిన యోధుడు ఎన్‌టిఆర్. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన ద్వారానే అటువంటివారి కలలు నెరవేరుతాయి. ఆ దిశగా టిడిపి శ్రేణులు యోచిస్తే పాలక కూటమిపై ఒత్తిడి పెరుగుతుంది. భారతదేశ చరిత్రలో మొట్టమొదట ఏర్పడ్డ భాషాప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌ను కాంగ్రెస్, బిజెపి కూడబలుక్కొని నిలువునా చీల్చాయి. తీవ్రమైన నష్టాన్ని కలిగించే రాష్ట్ర విభజనను కోస్తాంధ్ర, రాయలసీమ ప్రజలు వ్యతిరేకించడంతో పార్లమెంటులో ప్రత్యేక హోదా, అదేవిధంగా ఇంకొన్ని హామీలనూ ఇచ్చారు. అంతేగాక 2014 ఎన్నికల్లో రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామనీ, విభజన హామీలు నెరవేరుస్తామనీ నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ తిరుపతి బహిరంగ సభలో వాగ్దానం చేసి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారానికి వచ్చారు. కానీ మోడీ సర్కారు మాట మార్చి 'హోదా ముగిసిన అధ్యాయం' అని ప్రకటించి రాష్ట్ర ప్రజలను మోసపుచ్చింది. ఆ తరువాత రాష్ట్రంలో అధికారానికి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి కూడా హోదాపై ఏమీ చేయలేమని చేతులెత్తేయడం దారుణం. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఒక తప్పనిసరి అవసరం. రాష్ట్ర పారిశ్రామికీకరణకు, యువతకు ఉపాధి కల్పనకూ, రాష్ట్ర బడ్జెట్ సహాయానికీ%ొ% ఇలా సకల విధాలా ఇది ఎంతో ప్రయోజనకరం. దాన్ని సాధించుకోవడానికి రాష్ట్ర ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలి. పాలకులను నిలదీయాలి.

బాల్య వివాహాలు చాలా పాతకాలం నాటి మాట

బాల్య వివాహాలు చాలా పాతకాలం నాటి మాట. నేటికీ కొనసాగుతున్న తాజా అనాచారం. ఆడది అవనిలో సగం.. ఆకాశంలో సగం అని నిరూపించుకుంటున్న ఈ రోజుల్లోనూ బాల్య వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతున్నట్లు 'ది లాన్సెట్ జర్నల్' వెల్లడించింది. అంతేకాదు కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా చదువులు చతికిలబడ్డాయి. పేదరికం పెరిగిపోయింది. ఫలితంగా వచ్చే దశాబ్ద కాలంలో కోటి మంది బాలికలు వివాహ చట్రంలో ఇరుక్కుపోనున్నారు. ఏటా 1.2 కోట్ల మంది బాల్యంలోనే వివాహ వ్యవస్థలోకి నెట్టబడతారని లాన్సెట్ చెబుతోంది. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పుగా మారతాయి. ఎదిగీ ఎదగని శరీరం, అవగాహనలేని వయసు, పరిపక్వతలేని మనసు, అమ్మపై ఆధారపడే వయస్సులో అమ్మగా మారడం ఆ చిన్నారి ఎదుగుదలకు ఆటంకం. 'మాకు ఈడు లేదు ఇగురం లేదు ఓ ఎమ్మాలో/ ఇంతలోనే పెళ్లి అంటారా?.. మా ఎమ్మాలో/ సంసారమీద సత్తువ ఉందా?.. ఓ ఎమ్మాలో/ నా బాల్యమంత బందీ జేస్తారా?.. ఓ ఎమ్మాలో/ వద్దే వద్దమ్మ నాకు బాల్య వివాహం బడి ఈడులోనే బండెడంత బాధ్యత భారం' అంటారో కవి. బాల్య వివాహాలు నిరోధించడానికి రాజారామ్ మోహన్‌రారు, కందుకూరి వీరేశలింగం వంటివారు కృషి చేసినా ఈ మూఢాచారం నేటికీ కొనసాగుతోంది. తల్లి గర్భం నుంచే సమాజంతో నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి బాలికలది. సాధ్యమైనంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి వదిలించుకోవాలన్న పురుషాధిక్య భావజాలం ఆడపిల్ల అందమైన కలలను, భవితను, జీవితాన్ని చిదిమేస్తోంది. 'బాల్యంలో/ బొమ్మకు అమ్మనయ్యానని సంతోషించాను/ ఇప్పుడు/ అమ్మనూ నేనే, బొమ్మనూ నేనే' అంటారు కవయిత్రి అంజన. చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలికలు చిన్న వయసులో పెళ్లి వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనులవుతారు. శారీరక, మానసిక పరిపక్వత లేని వయసులో గర్భం ధరించడం వల్ల మాతాశిశు మరణాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చిన్నతనం నుంచే వారి హక్కులు ఉల్లంఘించబడుతూ, ఆర్థిక పరాధీనతను పెంచుతున్నాయి. 'బాల్య వివాహాలు బానిసత్వం యొక్క ఒక రూపం. దానిని రద్దు చేయాలి' అంటారు నెల్సన్ మండేలా. బాల్య వివాహాలు సామాజిక దురాచారం. వీటిని అరికట్టడం వలన మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా వుందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత దేశంలో మొట్టమొదటిగా 1929లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత క్రమంగా పరిస్థితి మరింత మెరుగుపడుతూ వచ్చింది. అయినా నేటికీ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. 18 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే, తల్లిదండ్రులతోపాటు వివాహం చేసిన వారికి కూడా రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తారని చట్టం చెబుతోంది. బాలలకు చట్టంలో సమానత్వం వుందని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం రావాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం చేపట్టింది. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపున దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు నిరాఘాటంగా జరుగుతున్నాయి. 'ఆడదే ఆధారం/ మన కథ ఆడనే ఆరంభం/ ఆడదే సంతోషం/ మనిషికి ఆడదే సంతాపం' అంటాడో సినీ కవి. మనిషి కథ ఆరంభమైన చోటనే అంతం కాకూడదు, అది సంతాపంగా మారకూడదు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేది, వారి జీవితాన్ని వెలుగు దివ్వెగా మార్చేది, పురుషాధిక్యతను ప్రశ్నించేది చదువు మాత్రమే. ఇది నిషిద్ధ స్వప్నం కాదు. ఈ పురుషాధిపత్య సంకెళ్లను ఛేదించి, తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సాధికారయత్నం. 'ఇతిహాసపు చీకటి కోణం/ అట్టడుగున పడి కాన్పించని/కథలన్నీ కావాలిప్పుడు/ దాచేస్తే దాగని సత్యం' అంటారు మహాకవి శ్రీశ్రీ. ఆడబిడ్డను బతకనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం ఎగరనిద్దాం.